సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,
ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 30 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 272/ పేజీలు : 8 / వెల : రూ.5/-



ఏపీ టెట్ ఫైనల్ ఆన్సర్ 'కీ' విడుదల..



# ఏపీని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం రండి

- దిగ్గజ సంస్థలు మైక్రోసాఫ్ట్, యాపిల్, అడోబ్‌లకు లోకేశ్ ఆహ్వానం
- సత్య నాదెళ్ల, ప్రియా బాలసుబ్రహ్మణ్యం, శంతను నారాయణ్ సానుకూల స్పందన
- అమరావతిని ఏఐ రాజధానిగా చేయడమే లక్ష్యమన్న మంత్రి

2లో

**అమరావతి:** అమరావతిని కృత్రిమ మేధ (ఏఐ) రాజధానిగా చేయడమే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రాజధాని అమరావతిలో ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి లోకేశ్.. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, యాపిల్ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యం, అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌లతో వేర్వేరుగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో కల్పిస్తున్న అవకాశాలు, ప్రోత్సాహకాలు, రాయితీలు, మౌలిక సదుపాయాల గురించి వారికి వివరించారు. రాష్ట్రానికి రావాలని ఆహ్వానించగా వారు సానుకూలంగా స్పందించారు. ఏపీలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ రంగాల అభివృద్ధికి సహకరిస్తామని సత్య నాదెళ్ల హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తామని ప్రియా సుబ్రహ్మణ్యం, శంతను నారాయణ్ చెప్పారు. రెడ్మండ్‌లో మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'క్లౌడ్ ఆధారిత ప్లాట్‌ఫాంల అమలు, డేటా ఎనలిటిక్స్‌కి ఏఐ వినియోగం, సైబర్ సెక్యూరిటీ మెరుగుపరచడం, స్మార్ట్‌సిటీ కార్యక్రమాల్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న డిజిటల్



# మూసీపై ముందుకే

- ఇలాగే వదిలేస్తే దయనీయంగా మారుతుంది..
- పునరుజ్జీవం పూర్తయితే ఆర్థికాభివృద్ధి
- మరో నగరాన్ని సృష్టించినట్లవుతుంది..
- విపక్షాలకు విజన్ ఉంటే చెప్పమనండి.. చర్చిస్తాం
- మొదటి దశలో బాపూఘాట్ నుంచి ఎగువకు అభివృద్ధి
- మూడు నెలల్లోనే డీపీఆర్ సిద్ధం
- గోదావరి నీటి మళ్లింపు పనులకు వచ్చే నెలలో టెండర్లు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

2లో

హైదరాబాద్ : మూసీ సరిహద్దులు ఎక్కడివరకు అన్నది నిర్ణయిస్తేనే కదా డిజైన్, డ్రాయింగ్, డీపీఆర్ తయారు చేసేది.. ఫలానా ప్రాంతంలో ఓ కాంప్లెక్స్, పార్కు వస్తాయనుకున్నాక.. తర్వాత వీలు కాకుంటే మొత్తం లక్ష్యమే దెబ్బతింటుంది కదా. ఎంత స్థలం ఉందో తెలిస్తే.. ఎలాంటి భవనం కట్టాలో, ఎంత విస్తీర్ణంలో కట్టాలో డిజైన్ చేసుకుంటాం. నేను 80 వేల పుస్తకాలు చదవలేదు. కాళేశ్వరంలో అన్నీ మీరే చెప్పి చేయించినట్లుగా.. నాకు అంత అనుభవం, పరిజ్ఞానం లేవు.

# రాష్ట్రంలో మూడు.. గోల్ఫ్ కోర్స్ క్లబ్‌లు

రాష్ట్రంలో అమరావతి, అనంతపురం, విశాఖపట్నంలో ప్రభుత్వ సహకారంతో అంతర్జాతీయ స్థాయి గోల్ఫ్ కోర్సు క్లబ్‌ల ఏర్పాటుకు 'ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా' (పీజీఐటీ) ఛైర్మన్, మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్ ముందుకొచ్చారు.

- అమరావతి, అనంతపురం, విశాఖలో ఏర్పాటుపై దృష్టి
- సీఎం చంద్రబాబుతో మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్ భేటీలో ప్రతిపాదన
- ఉండవల్లిలో చంద్రబాబుతో కపిల్‌దేవ్

**అమరావతి:** రాష్ట్రంలో అమరావతి, అనంతపురం, విశాఖపట్నంలో ప్రభుత్వ సహకారంతో అంతర్జాతీయ స్థాయి గోల్ఫ్ కోర్సు క్లబ్‌ల ఏర్పాటుకు 'ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా' (పీజీఐటీ) ఛైర్మన్, మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్ ముందుకొచ్చారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసిన కపిల్‌దేవ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌లతో కలిసి దాదాపు 45 నిమిషాలపాటు చర్చించారు. క్రికెట్ ఇప్పటికే బాగా అభివృద్ధి చెందిందని, గోల్ఫ్‌కు కూడా అంతే ప్రాధాన్యం ఉందని కపిల్‌దేవ్ వివరించారు. ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా దేశవ్యాప్తంగా గోల్ఫ్‌ను విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చంద్రబాబుతో అన్నారు. ఈ క్రమంలోనే ఏపీలోనూ గల్ఫ్ క్లబ్‌ల ఏర్పాటుకు ముందుకొచ్చినట్లు వివరించారు. ఇందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని చంద్రబాబు ఆయనకు హామీ ఇచ్చారు. ఏపీకి అంబాసిడర్‌గా ఉండాలని కపిల్‌దేవ్‌ను ఎంపీ శివనాథ్ కోరారు. 'క్రీడలపై సీఎం చంద్రబాబుకు చాలా ఉత్సుకత ఉంది. గోల్ఫ్‌పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రీడను అభివృద్ధి చేయాలన్న నా ఆకాంక్ష విషయంలో చంద్రబాబు ఇచ్చింది హామీ అనే కంటే ఆయన ఆశీస్సులు లభించాయని భావిస్తున్నా. గోల్ఫ్ కోర్స్‌ల ఏర్పాటుకు భూమి ఎక్కడ ఇవ్వాలనేది ప్రభుత్వ నిర్ణయం' అని చంద్రబాబుతో భేటీ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కపిల్‌దేవ్ అన్నారు. 'ఏపీలోనూ గోల్ఫ్‌ను అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నాం. మరో రెండు, మూడు సమావేశాల తరువాత తుది నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రంలోని యువ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఆడేలా చేస్తాం' అని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మాట్లాడుతున్న మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్. చిత్రంలో మానవ్ జైనీ, ఎంపీ కేశినేని చిన్ని 'లెజండరీ క్రికెటర్, ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్

..2వ పేజీలో



# ముమ్మాటికీ ఉమ్మడి ఆస్తులే

## అవి జగన్, షర్మిల ఇద్దరికీ సమానమే...



- రాజశేఖరరెడ్డి బతికుండగా వాటిని పంచలేదు
- మనవడు, మనవరాళ్లకూ సమానంగా పంచాలనేది ఆయన ఆజ్ఞ
- షర్మిలకు ఇచ్చిన ఆ రూ.200 కోట్లూ డివిడెండ్లే
- ఒక బిడ్డకు మరో బిడ్డ అన్యాయం చేస్తున్నందునే వాస్తవాలు మాట్లాడుతున్నా
- సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చెప్పినవన్నీ అసత్యాలే
- వైఎస్ అభిమానులకు బహిరంగ లేఖ రాసి, జగన్‌కు షాక్ ఇచ్చిన విజయమ్మ

**అమరావతి** : రాజశేఖరరెడ్డి బతికి ఉండగా ఆస్తుల పంచలేదని జగన్, షర్మిల తల్లి విజయమ్మ స్పష్టం చేశారు. అన్నీ కుటుంబ ఆస్తులేనని ఆమె కుండబద్దలు కొట్టినట్లు వివరణ ఇచ్చారు. ఆస్తులు ఇద్దరికీ సమానమనేది నిజమని.. మనవడు, మనవరాళ్లు.. నలుగురికీ ఆస్తులు సమానంగా ఉండాలన్న వైఎస్సార్ ఆజ్ఞ అంతే వాస్తవమని ఆమె పేర్కొన్నారు. జగన్, షర్మిల పేరిట రాజశేఖరరెడ్డి కొన్ని ఆస్తులు పెట్టారని, అది పంపకం ముమ్మాటికీ కాదని విజయమ్మ తెలిపారు. ఒక బిడ్డకు మరో బిడ్డ అన్యాయం చేస్తున్నందునే ఈ వాస్తవాలన్నీ చెప్పాల్సి వచ్చిందని తేల్చేశారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి అసత్యాలు చెప్పారని విజయమ్మ మండిపడ్డారు. వైఎస్ బతికి ఉండగానే షర్మిలకు ఆస్తులు ఇచ్చేశారని జాబితా చదివిన వీరు.. జగన్ పేరుతో పెట్టిన ఆస్తుల జాబితా ఎందుకు బయటపెట్టలేదని ఆమె నిలదీశారు. కుమారుడు, కుమార్తె మధ్య ఆస్తుల గొడవల నేపథ్యంలో వైఎస్సార్ అభిమానులకు విజయమ్మ (వైఎస్ విజయ రాజశేఖరరెడ్డి) మంగళవారం బహిరంగ లేఖ రాసి జగన్‌కు షాకిచ్చారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే మనసుకు చాలా బాధేస్తోందని, అబద్ధాల పరంపరకు తెర దించాలనే లేఖ రాస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఇలాంటివి పిల్లలిద్దరికే కాదు.. రాష్ట్రానికీ మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఆస్తుల పంపకాలు జరిగిపోయాయని ఇంత కాలం తన సన్నిహితులైన వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ద్వారా చెప్పించిన జగన్ బండారాన్ని.. తల్లి విజయమ్మ ఒక్క లేఖతో బట్టబయలు చేశారు.

**సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలవి స్పృహ లేని మాటలు...** 'రాజశేఖరరెడ్డి బతికుండగా ఆస్తులు పంచలేదు. ఉన్న ఆస్తులు జగన్ కొన్ని, షర్మిల కొన్ని చూసుకున్నారు. అందరం కలిసే ఉన్నాం. ఆస్తులు పంచుకుందామనే సమయానికి రాజశేఖరరెడ్డి ప్రమాదంలో చనిపోయారు. ఈ విషయం ఆడిటర్ విజయసాయిరెడ్డికి స్పష్టంగా తెలుసు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి తదితరులు అసత్యాలు మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబ పరువు తీస్తున్నారు. వాళ్లు ప్రేమించే వైఎస్‌ను మరిచి స్పృహ లేకుండా అవాస్తవాలు చెబుతున్నారు. పిల్లలిద్దరూ పెరుగుతున్న రోజుల నుంచి వైఎస్సార్ కొన్ని ఆస్తులు పాప (షర్మిల) పేరుతో, కొన్ని ఆస్తులు జగన్ పేరుతో పెట్టారు. అది ముమ్మాటికీ ఆస్తులు పంచడం కాదు. వైఎస్సార్ బతికి ఉండగానే షర్మిలకు ఆస్తులు ఇచ్చేశారని

..2వ పేజీలో

# కాకినాడ జిల్లాలో.... లిఫియస్ ఫార్మా

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

అచ్యుతాపురం సెజ్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరణ



రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని మోదీ మంగళవారం వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు చేశారు. కాకినాడ జిల్లా తొండంగి మండలంలో ఏర్పాటు చేసిన లిఫియస్ ఫార్మా పరిశ్రమను ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధాని మోదీ మంగళవారం వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు చేశారు. కాకినాడ జిల్లా తొండంగి మండలంలో ఏర్పాటు చేసిన లిఫియస్ ఫార్మా పరిశ్రమను ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లాలో లిఫియస్ ఫార్మా పరిశ్రమ ద్వారా రెండు వేల మందికి ప్రత్యక్షంగా, మరికొంతమందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. దిల్లీలోని ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో రిమోట్

..2వ పేజీలో

# ముమ్మాటికీ ఉమ్మడి ఆస్తులే

**(మొదటిపేజి తరువాయి)** జాబితా చదివారు. జగన్ పేరుతో పెట్టిన ఆస్తుల జాబితా కూడా సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చదవాల్సింది' అని విజయమ్మ పేర్కొన్నారు.

**జగన్ వైఎస్‌కు మాటిచ్చింది నిజం...** 'విజయసాయిరెడ్డి ఆడిటర్‌గా ఉన్నందున ఆయనకన్నీ తెలుసు. మా బంధువైనందున వైవీ సుబ్బారెడ్డి ఎంఓయూపై సంతకం చేశారు. అయినా మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం చాలా బాధ కలిగించింది. అబద్ధాల పరంపర కొనసాగకుండా ఉండటానికి సూటిగా నిజం చెబుతున్నా. జగన్, షర్మిల ఇద్దరూ మా పిల్లలు. వారిని నేనూ, వైఎస్సార్ ఎంతో అపురూపంగా, ప్రేమగా పెంచుకున్నాం. అమ్మగా నాకు ఇద్దరూ సమానమే. రాజశేఖరరెడ్డి మాటా సమానమే. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానమనేది నిజం. నలుగురు చిన్న బిడ్డలకు ఆస్తులు సమానంగా ఉండాలన్న వైఎస్సార్ ఆజ్ఞ అంతే నిజం. ఆస్తుల వృద్ధిలో జగన్ కష్టం ఉందనేది నిజమైనా.. ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులే అనేది వాస్తవం. జగన్ బాధ్యత గల కుమారుడిగా కుటుంబ ఆస్తులను సంరక్షించాలి. వైఎస్సార్ చివరి రోజుల్లో 'నాన్నా.. నీ తర్వాత ఈ లోకంలో పాప మేలు కోరేవారిలో నేనే మొదటివాడిని' అని జగన్ మాట ఇచ్చింది కూడా నిజం. 'నాలో నాతో వైఎస్సార్' అనే పుస్తకంలో ఎప్పుడో ఈ విషయాన్ని రాశా' అని విజయమ్మ పేర్కొన్నారు.

**రెండు చేతులూ జోడించి మనవి చేసుకుంటున్నా...** 'ఒక బిడ్డ ఇంకో బిడ్డకు అన్యాయం చేస్తుంటే చూసి తట్టుకోవడం చాలా కష్టం. తల్లిగా అన్యాయం జరిగిన బిడ్డ పక్షాన ఉండి మాట్లాడటం నా విధి. నా ధర్మం కూడా. ఇంతమంది పెద్ద మనుషులు చెబుతున్న అబద్ధాల మధ్య నిజం తెలియాలనే..



ఇన్ని విషయాలు చెప్పాల్సి వచ్చింది. వాస్తవాలు ఇవే. నా మాటలు రచ్చను ఆపుతాయని విశ్వసిస్తూ... నేను రాకపోతే ఇలాగే కొనసాగుతుందనే మీ ముందుకు రావాల్సి వచ్చింది' అని విజయమ్మ వివరించారు. మీ ఆడబిడ్డగా రెండు చేతులూ ఎత్తి మనవి చేసుకుంటున్నా.. దయచేసి మా కుటుంబాన్ని, నా పిల్లలను తక్కువ చేసి మాట్లాడొద్దు.. దూషణలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

**జగన్ నోటితో చెప్పి.. చేతితో రాసిన ఒప్పందం...** 'విజయవాడలో నా సమక్షంలో ఆస్తుల్లో ఇవి జగన్‌కు, ఇవి పాపకు అని అనుకున్నారు. 2019లో రాసిన ఎంఓయూనే ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. ఇది జగన్ నోటితో చెప్పి, తన చేతితో రాసిన ఒప్పంద పత్రం. హక్కు ఉంది కాబట్టే షర్మిలకు రూ.200 కోట్ల డివిడెండ్లు ఇచ్చారు. పాపకు హక్కు ఉంది కాబట్టే ఎంఓయూ అధికారికంగా రాసుకున్నారు. ఎంఓయూలో పాపకు ఇవ్వాల్సిన ఆస్తులు జగన్ గిఫ్ట్‌గా ఇస్తున్నవి కాదు. బాధ్యతగా ఇస్తున్నవి. అదీ ఈడీ ఎటాచ్‌మెంట్‌లో లేవు కాబట్టే.. ఎంఓయూలో ఉన్న సరస్వతీ షేర్లు 100%, ఎంఓయూలో లేని యలహంక (బెంగళూరు) ప్రాపర్టీ 100% పాపకు వెంటనే ఇస్తానని జగన్ అప్పుడే మాటిచ్చి సంతకం పెట్టారు. ఇవి ఇవ్వలేదు. ఎటాచ్‌మెంట్‌లో లేని ఆస్తుల విషయంలోనూ పాపకు అన్యాయం జరిగింది. పాప భాగానికి వచ్చిన భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, వైఎస్సార్ ఇల్లు.. ఇలాంటివి కేసుల తర్వాత ఇవ్వాల్సి ఉంది. 2019 వరకు కలిసి ఉన్నా వ్యాపారంలో షర్మిలను భాగస్వామిని చేయలేదు. అయినా ఆమె జగన్ చెప్పినట్లు రాజకీయాల్లో నిస్వార్థంగా కష్టపడింది. జగన్ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసింది' అని విజయమ్మ గుర్తుచేశారు.

**అప్పుడూ, ఇప్పుడూ నేనే సాక్షిని...** 'రాజశేఖరరెడ్డి మన మధ్య నుంచి వెళ్లిపోయాక 2009 నుంచి 2019 వరకు పదేళ్లు జగన్, షర్మిల కలిసే ఉన్నారు. డివిడెండ్ రూపంలో జగన్ వాటా తీసుకొని.. రూ.200 కోట్లు పాప వాటాగా ఇచ్చారు. ఎంఓయూ ప్రకారం జగన్‌కు 60%, పాపకు 40%. ఎంఓయూకు ముందు చెరి సగం డివిడెండ్ తీసుకునేవారు. ఎందుకంటే పాపకు సమాన వాటా ఉంది కాబట్టే. వీటన్నింటికీ అప్పుడూ, ఇప్పుడూ నేనే సాక్షిని. పిల్లలు పెద్దవాళ్లయ్యారు. నాకూ అల్లుళ్లు వస్తారు. నీకూ అల్లుడు, కోడలూ వస్తారు. మనం కలిసి ఉన్నట్లు.. వాళ్లు కలిసి ఉండకపోవచ్చు. కాబట్టి విడిపోదామని 2019లో సీఎం అయిన రెండు నెలలకు ఇజ్రాయెల్ పర్యటనలో జగన్ షర్మిలతో అన్నారు. అప్పటి వరకు కలిసి ఉన్న కుటుంబం ఆస్తుల పరంగా విడిపోవాలని నిర్ణయించాం' అని విజయమ్మ వివరించారు.

## రాష్ట్రంలో మూడు గోల్ఫ్ కోర్స్ క్లబ్‌లు

**(మొదటిపేజి తరువాయి)** ఇండియా ఛైర్మన్ కపిల్‌దేవ్, ఆయన ప్రతినిధులతో భేటీ ఆహ్లాదకరంగా సాగింది. అమరావతిలో అంతర్జాతీయ గోల్ఫ్ కోర్స్ క్లబ్, అనంతపురం, విశాఖలో ప్రీమియర్ గోల్ఫ్ కోర్స్ క్లబ్బుల ఏర్పాటుపై దృష్టి సారించాం. ప్రభుత్వం మన యువతలో గోల్ఫ్‌పై మక్కువను పెంపొందిస్తుంది.. క్రీడా నైపుణ్యానికి ఏపీ నిజమైన హబ్‌గా మార్చడానికి వీలుగా క్రీడా దిగ్గజాల సహకారం కోసం ఎదురు చూస్తున్నాం' కపిల్‌దేవ్‌తో భేటీ తరువాత ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు

## ఏపీని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం రండి



**(మొదటిపేజి తరువాయి)** గవర్నెన్స్ విధానాలకు సహకరించాలి. ఏపీని సాంకేతికత రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ పార్కులను నిర్మిస్తున్నాం. ఇందుకు మైక్రోసాఫ్ట్ సహకారం అవసరం. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్ల ఏర్పాటుతో ఏపీ ప్రపంచస్థాయి సంస్థలకు ప్రాంతీయ కేంద్రంగా మారుతుంది' అని తెలిపారు.

**అగ్రిటెక్-ఏఐ అనుసంధానంతో విప్లవాత్మక మార్పులు**

'ఏపీలో అత్యుత్తమ ఐటీ, ఇంజినీరింగ్ ప్రతిభావంతుల్ని తయారుచేసే విద్యావ్యవస్థ ఉంది. రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముక. అగ్రిటెక్-ఏఐ అనుసంధానంతో రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులొస్తాయి. మైక్రోసాఫ్ట్ సాంకేతిక నైపుణ్యంతో ఉత్పాదకతను పెంచే వ్యవసాయ విధానాల్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగంగా సులభంగా అనుమతులు, వేగంగా ప్రాజెక్టు అమలు, వాణిజ్య అనుకూల విధానాలతో రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులేస్తోంది' అని వివరించారు. అనంతరం సత్య నాదెళ్ల మాట్లాడుతూ.. మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో క్లౌడ్ సేవలు, ఏఐ-డ్రివెన్ సొల్యూషన్ రంగంలో 211.9 ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిందని ఆయన వెల్లడించారు.

**మైక్రోసాఫ్ట్ కార్యాలయంలో మంత్రి లోకేశ్‌తో ఆ సంస్థ తెలుగు ఉద్యోగులు**

**అడోబ్ పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుచేయండి**

శాన్‌ఫ్రాన్సిస్కోలో అడోబ్ ప్రధాన కార్యాలయంలో సీఈఓ శంతను నారాయణ్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. 'ఏపీలో అడోబ్ పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కేంద్రం ఏర్పాటుచేయాలి. డిజిటల్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫాంలలో ఏఐ ఆధారిత పరిష్కారాలను ఏకీకృతం చేయడంలో అడోబ్ భాగస్వామ్యం అవసరం. ప్రజాసేవలను క్రమబద్ధీకరించడం, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత సమర్థంగా నిర్వహించడానికి, స్మార్ట్ పాలన, ఏఐ ఆధారిత పరిష్కారాల అమలులో రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయండి. ప్రభుత్వ సేవలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల్లో అడోబ్ ఏఐ సేవలు, సృజనాత్మకత, డిజిటల్ అనుభవం ఏపీకి ఉపయోగపడతాయి. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లకు అడోబ్ సృజనాత్మక సాధనాలు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడతాయి' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**యాపిల్ తయారీ యూనిట్‌కి ఏపీ అనువైనది...** శాన్‌ఫ్రాన్సిస్కోలోని యాపిల్ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యంతో సమావేశమయ్యారు. యాపిల్ ఆర్ అండ్ డీ కేంద్రం నెలకొల్పడానికి ఏపీ అనువైన ప్రాంతమని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి కోరారు. 'రాష్ట్రంలోని నాలుగు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో కోరుకున్నచోట యూనిట్ స్థాపనకు సదుపాయాలు కల్పిస్తాం. రాష్ట్రాన్ని గ్లోబల్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాం. యాపిల్ భాగస్వామ్యంతో నైపుణ్య శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అనువైన విద్యాసంస్థలు ఉన్నాయి. ఆర్థికవృద్ధితో పాటు సాంకేతిక పురోగతి, సమాజాభివృద్ధి లక్ష్యాల సాధనకు రాష్ట్రప్రభుత్వంతో కలిసి దీర్ఘకాలిక భాగస్వామ్యం వహించాలి' అని కోరారు.

## శ్రీశైలం భక్తులకు షాకింగ్ న్యూస్..

### బస్టాండ్ సమీపంలో మాటువేసిన చిరుతపులి..!

**అంతకు ముందు శ్రీశైలం, హైదరాబాద్ హైవే వట్టరపల్లి వద్ద కూడా రోడ్డుపై పులి సంచారం చేస్తూ కనిపించింది. హైవేపై వెళ్తున్న ప్రయాణికులు ఈ దృశ్యాలను వీడియో తీశారు. వారం రోజుల కిందట అచ్చంపేట ప్రాంతంలో కూడా పెద్దపులి సంచారం చేస్తూ కనిపించింది.**



శ్రీశైలం రోడ్లపై మరోసారి చిరుత హల్‌చల్ చేసింది.. శ్రీశైలం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో చిరుతపులి కనిపించటం కలకలం రేపుతోంది. బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రయాణికులు, స్థానికులు ఈ దృశ్యాలను వీడియో తీశారు. ఒక్కసారిగా చిరుతపులిని చూసి భయాందోళనకు గురైన భక్తులు,స్థానికులు. బస్టాండ్ సమీపంలో ఓ గోడపై కూర్చున్న చిరుతపులిని వీడియోను రికార్డ్ చేశారు. వీడియో అధికారులకు కూడా చేరటంతో స్థానిక ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని అటవిశాఖ,దేవస్థానం అధికారులు సూచిస్తున్నారు. అంతకు ముందు శ్రీశైలం, హైదరాబాద్ హైవే వట్టరపల్లి వద్ద కూడా రోడ్డుపై పులి సంచారం చేస్తూ కనిపించింది. హైవేపై వెళ్తున్న ప్రయాణికులు ఈ దృశ్యాలను వీడియో తీశారు. వారం రోజుల కిందట అచ్చంపేట ప్రాంతంలో కూడా పెద్దపులి సంచారం చేస్తూ కనిపించింది. అమ్రాబాద్‌లోని తిరుమలాపూర్ సమీపంలో రోడ్డుపై తిరుగుతూ స్థానికుల కంట పడింది. కాసేపు రోడ్డుపై తిరిగి అడవిలోకి వెళ్ళిపోయింది.

## ఏపీ టెట్ ఫైనల్ ఆన్సర్ 'కీ' విడుదల..

### మరో రెండు రోజుల్లోనే ఫలితాలు!

**ఏపీ టెట్ జులై-2024 పరీక్షల తుది ఆన్సర్ కీ విడుదలైంది. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన కీలను సెషన్ల వారీగా విడివిడిగా వెబ్ సైట్ లో పొందుపరిచారు. ఈ కీ ఆధారంగానే టెట్ ఫలితాలు వస్తాయి. మరో రెండు రోజుల్లో టెట్ రిజల్ట్స్ కూడా రానున్నాయి. టెట్ ఆన్సర్ కీ కోసం ఈ కింది లింక్ పై క్లిక్ చేయండి..**

**అమరావతి :** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్ జులై-2024) పరీక్షల తుది ఆన్సర్ 'కీ' వచ్చేసింది. ఈ మేరకు విద్యాశాఖ అధికారిక




వెబ్‌సైట్‌లో టెట్ తుది ఆన్సర్ కీని విడుదల చేసినట్లు విద్యాశాఖ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 27వ తేదీనే ఫైనల్ కీ విడుదల కావల్సి ఉండగా.. కొన్ని అనివార్య కారణాల వల్ల అది అలస్యం అయ్యింది. తాజాగా అన్ని సబ్జెక్టుల కీలను విద్యాశాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ప్రకారంగానే టెట్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఇక తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 2వ తేదీన టెట్ ఫలితాలు ప్రకటన ఉంటుంది. ఈ తేదీలో ఏవైనా అటుఇటుగా మార్పులు ఉంటే నవంబర్ తొలి వారంలో ఎప్పుడైనా టెట్ రిజల్ట్స్ వచ్చే అవకాశం ఉంది. కాగా టెట్ పరీక్షలు అక్టోబర్ 3 నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన విషయం తెలిసిందే. టెట్‌కు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగాగా.. వారిలో 3,68,661 మందిఅంటే 86.28 శాతం మంది హాజరయ్యారు. మొత్తం 17 రోజల పాటు రోజుకు రెండు షిప్టులుగా ఈ పరీక్షలు నిర్వహించారు.

# కాకినాడ జిల్లాలో లిఫియస్ ఫార్మా

**(మొదటిపేజి తరువాయి)**

నొక్కి ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఇక్కడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ 135 ఎకరాల్లో రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 15 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పరిశ్రమను ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఇక్కడ యాంటీ బయాటిక్ పెన్సిలిన్ మందును ఉత్పత్తి చేస్తారని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా ఏడాదికి రూ. 400 కోట్ల నుంచి రూ. 500 కోట్ల విలువైన మొక్కజొన్న ఉత్పత్తులను రైతుల నుంచి కొనుగోలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫార్మా సంస్థ ప్రతినిధులు సంజయ్ చతుర్వేది, యుగంధర్, శరత్‌చంద్రారెడ్డి, నిత్యానందరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, హిమాన్షురాయ్, సుబ్రహ్మణ్యన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఆన్‌లైన్‌లో కార్మికశాఖ సేవలు : మంత్రి వాసంశెట్టి సుభాష్**

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో రూ. 62 కోట్లతో 30 పడకల కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐ) ఆసుపత్రి నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈఎస్ఐ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచితంగా వైద్యసేవలు పొందవచ్చన్నారు. కార్మికశాఖ సేవలను ఆన్‌లైన్ ద్వారా అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 14 లక్షల మందికి నెలకు రూ. 450 కోట్లు చెల్లిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయ్ కృష్ణన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# మూసీపై ముందుకే

**(మొదటిపేజి తరువాయి)** అందుకే అంతర్జాతీయంగా అనుభవం ఉన్న సంస్థలతో కన్సార్షియం ఏర్పాటు చేసి కాన్సెప్ట్ తయారు చేయిస్తున్నా... 'మూసీని ఇలాగే వదిలేస్తే ఏమీ మిగలదు. హైదరాబాద్ పరిస్థితి దయనీయంగా మారుతుంది. 55 కి.మీ. మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుత నగరంగా మారుతుంది. ఆర్థికంగా చాలా అభివృద్ధి చెందుతుంది. దక్షిణ కొరియా రాజధాని సియోల్ వంటి నగరాలకు దీటుగా తయారవుతుంది. మూసీ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదు. ఎలాంటి రాజీ లేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సియోల్‌లో చుంగేచాన్ పునరుద్ధరణ, హాన్ రివర్ ఫ్రంట్ అభివృద్ధిని పరిశీలించి వచ్చిన మీడియా ప్రతినిధులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. మూసీ పునరుద్ధరణపై తన అభిప్రాయాలను వివరించారు. ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 'మూసీలో మొదట బాపూఘాట్ నుంచి ఎగువకు 21 కిలోమీటర్ల మేర ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తాం. నేను ఏదైనా ప్రారంభించే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తా. అందరి అభిప్రాయాలు విని.. మొదలుపెట్టాక, ఆపబోను. విపక్షాలకు దీనిపై విజన్ ఉంటే ఆ డాక్యుమెంట్‌ను ఇమ్మని కోరుతున్నా. నాతో మాట్లాడవద్దనుకుంటే ఉప ముఖ్యమంత్రి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. ఇలా ఎవరికైనా విజన్ డాక్యుమెంట్ ఇవ్వండి. త్వరలోనే అఖిలపక్షం లేదా అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిస్తాం. కేసీఆర్‌ను గద్దె దింపి, ముఖ్యమంత్రి కావాలనుకున్నాను, అయ్యాను. ఇంతకంటే నాకు కావాల్సిందేమీ లేదు.. నా పూర్తి సమయాన్ని, శక్తి సామర్థ్యాలను రాష్ట్రాభివృద్ధికి వినియోగించడం తప్ప. నేను ప్రస్తుతం మూసీ కాన్సెప్ట్ తయారీలో నిమగ్నమయ్యాను. దీని తర్వాత పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతా.

**డీపీఆర్ రూపకల్పనలో కన్సార్షియం..** అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఐదు కన్సల్టెన్సీ సంస్థల కన్సార్షియం మూసీ పునరుజ్జీవం డీపీఆర్‌ను రూపొందిస్తోంది. ఈ పనిని రూ.141 కోట్లతో అప్పగించాం. డిజైన్, డ్రాయింగులు, నిర్మాణాలు, ఆర్థిక మోడల్ ఇలా అన్నీ తయారు చేస్తారు. మూసీ పునరుజ్జీవం ప్రాంతంలో ఓ రైతు బజార్ ఉంది. అందులో విక్రయించుకునేవారందరికీ ప్రత్యామ్నాయం చూపాల్సిందే కదా. చిన్న ఉద్యోగులు, వ్యాపారులు ఇలా ఎవరి హక్కులకూ భంగం కలగనివ్వం. ఇలాంటి వారికోసమే ప్రత్యేకంగా బజార్లు ఏర్పాటు చేస్తాం. మూసీ పునరుజ్జీవం పూర్తయితే నైట్ బజార్లు తెరుచుకుంటాయి. ఆర్థికంగా ఇవన్నీ కొత్త కేంద్రాలుగా మారతాయి. ఇంకో నగరాన్ని సృష్టించినట్లవుతుంది. సామాన్యులకు అవసరమైన వినోదాలన్నీ ఇక్కడ ఉంటాయి.

**అభ్యంతరాలు, సందేహాలుంటే చెప్పండి...** అభ్యంతరాలు, సందేహాలు ఉంటే చెప్పమని అడిగా. మీకున్న ప్రపంచ పరిజ్ఞానం, పదేళ్ల పాలనానుభవం కలిపి ఏం చేయాలో, తక్కువ ఖర్చుతో ఎలా చేయవచ్చో చెప్పండి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ ఏం కోరుకుంటున్నారో వారికే తెలియదు. మల్లన్నసాగర్‌లో 50 వేల ఎకరాల భూమి పోయింది. 14 గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేశారు. మరో రూ.47 వేల కోట్ల పనులున్నాయి. అయినా ఆ ప్రాజెక్టు కూలిపోయింది. మూసీ పునరుజ్జీవం కోసం తీసుకుంటున్నది మూసీ భూమే. అక్కడి ప్రజలకు ఇళ్లు, పరిహారం, ఇతర సౌకర్యాలు, ప్రత్యామ్నాయ ఉపాధి ఇలా అన్నీ ఇచ్చి ఆదుకుంటాం.

**దీపావళికి కొత్త అర్థం చెప్పారు..** తన తాతలకు లేని సూటూ బూటూ కేటీఆర్‌కు ఎందుకు? మీరు అభివృద్ధి చెందవచ్చు.. కానీ ఈ నగరం పరివర్తన చెందకూడదా? మీలా అందరికీ ఫాంహౌస్‌లు, భవనాలు ఉండవు కదా. దీపావళికి కూడా కొత్త అర్థం చెప్పారు. దీపావళి అంటే చిచ్చుబుడ్లు అని తెలుసు.. కానీ జన్వాడ ఫామ్‌హౌస్‌లో సారా బుడ్లు బయటపడ్డాయి. పోలీసులకు సమాచారం వస్తే వెళ్లారు. కానీ కేసినో, విదేశీ మద్యం, నాన్‌డ్యూటీ మద్యంతోనా దీపావళి? **- సీఎం రేవంత్‌రెడ్డి**

**కాన్సెప్ట్ మాత్రమే నాది..** మూసీ పునరుజ్జీవానికి కాన్సెప్ట్ మాత్రమే నాది. దాన్ని ఎలా చేయాలి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలోనా, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లోనా అన్నది కన్సార్షియం సిఫార్సు చేస్తుంది. కాన్సెప్ట్ పూర్తయ్యి, పని ప్రారంభించడానికి 18 నెలలు పడుతుందనుకున్నాం... కానీ నిర్విరామంగా పనిచేస్తున్నందున మూడు నెలల్లో సిద్ధమవుతుంది. మేం నిరంతర అభివృద్ధితో పాటు అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాం, వ్యవస్థను నిద్రపోనివ్వడం లేదు' అని సీఎం వివరించారు.

**హైదరాబాద్ అభివృద్ధికి ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు...** మూసీ ప్రాజెక్టుకు రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తారన్న విపక్షాల విమర్శలపై ప్రస్తావించగా.. భూసేకరణ, పునరావాసం ఖర్చు మాత్రమే ప్రభుత్వం భరిస్తుందని, ఇతర ఖర్చులు భరించే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలన్నది తమ లక్ష్యమని వివరించారు. 'ఇందులో మెట్రోరైలు రెండోదశ అభివృద్ధికి రూ.25 వేల కోట్లు, ఫ్యూచర్ సిటీ మెట్రో రైలుకు రూ.10 వేల కోట్లు, ఆర్ఆర్ఆర్‌కు రూ.35 వేల కోట్లు, రేడియల్ రోడ్లకు రూ.10 వేల కోట్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, మూసీ పరిహారం, ఎస్టీపీలకు కలిపి రూ.10-15 వేల కోట్లు ఖర్చు చేస్తాం. గోదావరి నీటిని మళ్లించే పనికి రూ.6-7 వేల కోట్లు ఇందులో భాగమే. కంటోన్మెంట్‌లో రెండు ఎలివేటెడ్ కారిడార్లకు రూ.10 వేల కోట్లు ఖర్చవుతాయి. దీని గురించి వై.ఎస్., కేసీఆర్ ప్రభుత్వాలు ప్రయత్నించినా రాని అనుమతులు నేను మొదటి మూడు నెలల్లోనే సాధించా' అని తెలిపారు.

**కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది..** 'మేం అధికారంలోకి వచ్చిన 10నెలల్లో భూములు, ఓఆర్ఆర్ వంటివి అమ్మేయలేదు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే.. రుణమాఫీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మేం రూ.49 వేల కోట్ల రుణం తెస్తే, పాత అప్పులకు రూ.56 వేల కోట్లకు పైగా కిస్తీలు చెల్లించాం. ప్రతినెలా రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.ఆరేడు వందల కోట్లు అదనంగా రుణాలకే కట్టాల్సి వచ్చింది. రూ. 3 లక్షల కోట్లు అప్పు ఉందనుకుంటే.. మేం అధికారంలోకి వచ్చాక వివరాలు తీస్తే రూ. 7.5 లక్షల కోట్లు తేలింది. ప్రతి నెలా మొదటి రోజు జీతాలిస్తున్నాం. రుణమాఫీకి రూ.18 వేల కోట్లు చెల్లించాం. కాంట్రాక్టర్లకు రూ.52 వేల కోట్ల బకాయిలు పెట్టి పోతే రూ.10 వేల కోట్లు చెల్లించాం. గృహలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు లాంటివన్నీ అమలు చేశాం.

**వాళ్ల దుష్ప్రచారంతో మేలే జరిగింది..** హైడ్రా వల్ల ఆదాయం తగ్గిపోయిందనేది దుష్ప్రచారం. వరంగల్, కరీంనగర్‌లో హైడ్రా లేదు కదా. దేశమంతటా రెవెన్యూపై కొంత ప్రభావం ఉంది. హైదరాబాద్ నాశనమైపోయిందంటూ కేటీఆర్ చేసిన ప్రచారం వల్ల కూడా రిజిస్ట్రేషన్లు కొంత తగ్గాయి. అయినా హైడ్రా, మూసీ అంశాలపై వాళ్లు చేసిన దుష్ప్రచారం మాకు మేలే చేసింది. మేం చేస్తున్నది మంచి పని అని దేశమంతటా తెలిసింది. నల్గొండ జిల్లాలో మూసీ పునరుద్ధరణ కోసం ప్రజలు ఆందోళన చేస్తున్నారు. విపక్షాలు ఇలాగే చేస్తే మూసీ ప్రాంత ప్రజలు వారిని దగ్గరకు కూడా రానీయరు. మూసీ మురికి వల్ల ఎంత నష్టం జరుగుతోందో వారికి తెలుసు. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. మీరు కూడా రండి వాస్తవాలేంటో చూద్దాం.

**మాట్లాడకుండా అడ్డుకోం..** గత ప్రభుత్వంలో మాదిరి మేం అణచివేతలకు పాల్పడం. ఎవరేం మాట్లాడతారో మాట్లాడనివ్వండి. చివరకు పోలీసులు కూడా బయటికొచ్చి మాట్లాడుతున్నారు. చర్చ జరగకుండా అనుమానాలు నివృత్తి కావు, అనుమానాలు తీరకుంటే అభివృద్ధి జరగదు. నేను ఫుట్‌బాల్ ఆటగాడిని. క్రికెట్‌లో లాగా ఇద్దరు యాక్టివ్‌గా ఉంటే ఫుట్‌బాల్‌లో సరిపోదు. అందరూ చురుగ్గా ఉండాలి. ఫుట్‌బాల్‌లో మ్యాపింగ్ చేస్తారు. నేను క్రికెట్ కాదు, ఫుట్‌బాల్ ఆడుతున్నా' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విపక్షాల్లో అందరూ మాట్లాడుతుండగా.. కాంగ్రెస్‌లో కొందరు మాత్రమే మాట్లాడుతున్నారేంటని ప్రశ్నించగా.. 'కాంగ్రెస్ ఉమ్మడి కుటుంబంలాంటిది. అందులో ఒక్కొక్కరు ఒక్కో రకంగా ఉంటారు కదా' అని సమాధానమిచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను త్వరలోనే సియోల్‌కు పంపిస్తామని, అక్కడికెళ్లి చూస్తే వాస్తవాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.

**ఊగిసలాటకు అవకాశం లేదు..** 'ఏ పనికైనా ఊగిసలాట ఉండకూడదు. డీఎస్సీ పూర్తి చేశాం. ఉద్యోగాలొచ్చిన వారు చేరారు. మిగిలిన వారు వేరే పనులకు వెళ్లిపోయారు. లేదంటే ఇది పూర్తి కాదు, ఇంకో పని చేసుకోరు. గ్రూప్-1 కూడా అంతే. త్వరగా భర్తీ చేయకుంటే అందరూ ఎప్పుడూ కోచింగ్ సెంటర్లలోనే ఉంటారు. దీనివల్ల ఆ సెంటర్లకు, దీన్ని రాజకీయం చేసేవారికీ సమస్యేమీ లేదు. నష్టపోయేది అభ్యర్థులే. వారిని దృష్టిలో పెట్టుకునే వేగంగా భర్తీ చేస్తున్నాం. 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలిచ్చాం. గ్రూప్-1 మెయిన్‌కు క్వాలిఫై అయిన వారిలో 52 శాతం బీసీలుంటే, 28 శాతం ఎస్సీ, ఎస్టీలున్నారు. అగ్రకులాలవారు 10 శాతం లోపే ఉన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్లోనే ఈ వివరాలున్నాయి. కానీ ప్రచారం ఇంకో రకంగా చేశారు. ఉద్యోగాల భర్తీ, 25 రోజుల్లో రూ.18 వేల కోట్ల రుణమాఫీనే మా చిత్తశుద్ధికి నిదర్శనం. తక్కువ సమయంలో ఇలా చేసిన చరిత్ర ఏ రాష్ట్రంలోనైనా ఉందా' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. స్కిల్స్ యూనివర్సిటీకి కంపెనీలు విరాళాలు ఇవ్వడాన్ని ప్రస్తావించగా.. 'గత పాలకులు సొంతానికి కొల్లగొట్టారు. మేం ప్రజా ప్రయోజనాల కోసం ఇమ్మంటున్నాం' అని సీఎం వ్యాఖ్యానించారు.

**చట్టప్రకారం జరుగుతాయి..** త్వరలోనే కొన్ని బాంబులు పేలతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా.. ఆయన ఏ సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేశారో తెలియదని సీఎం బదులిచ్చారు. 'కాళేశ్వరం, విద్యుత్తు ఒప్పందాలు, ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోంది. తుది నివేదికలొచ్చాక చట్టప్రకారం చర్యలుంటాయే తప్ప.. ఎవరిపైనా కక్షగట్టి వేధించబోం. చట్టప్రకారం నడుచుకుంటే ఎవరు నిందితులో వాళ్లు జైలుకు పోతారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దయ్యింది. ఆయన ఇప్పుడు అక్కడ అక్రమ వలసదారుగా ఉన్నట్లే' అని ముఖ్యమంత్రి అన్నారు. మూసీలో ఇంటింటి సర్వే చేయించాం. ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి ఆరునెలలు పూర్తిగా ఈ పనిలోనే నిమగ్నమయ్యారు. తర్వాతే ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమించాం. ఏ పనిని ఏ అధికారితో ఎప్పుడు చేయించుకోవాలన్నది ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఎవరి వర్కింగ్ స్టైల్ వారిది. కొందరు రామ్‌గోపాల్‌వర్మలా ఉంటారు, కొందరు రాజమౌళిలా ఉంటారు. సినిమా విడుదలయ్యే వరకు రాజమౌళి హడావుడి చేయరు.. విడుదలయ్యాక అది ఎంత గొప్పగా ఉందో తెలుస్తుంది.

### నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో పరుగులు పెట్టిస్తున్న

# యువ నాయకుడు కాగిత

**పెడన అక్టోబర్ 29 సూర్య న్యూస్:** ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ,నిరంతర కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న యువ



నాయకుడు పెడన నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్. ఐదు నెలల వ్యవధిలోనే 19 కోట్ల 55 లక్షల 40వేల నిధులతో నియోజవర్గం మొత్తం మీద 304 పనులకు శంకుస్థాపన చేసిన ఘనత ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి దక్కుతుంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలోని 4 మండలాల్లో ఆయా గ్రామాలలో సిమెంట్ రోడ్లు, కాంపౌండ్ వాల్సు, షెల్టర్లు నిర్మాణాలకు పల్లెపండుగ కార్యక్రమంలో శంకుస్థాపన చేశారు. ఇప్పటికే ఆయా గ్రామాలలో రోడ్లను వేయటం మొదలుపెట్టారు. నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ముందుంటున్నారు. కార్యకర్తలతో, నాయకులతో మమేకమవుతూ అభివృద్ధిలో సురుకైన పాత్ర వహిస్తున్నారు. ఫేస్ వన్ ,ఫేస్ టు గా విభజించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. పేస్ వన్ కింద బంటుమిల్లి మండలంలో 54 సీసీ రోడ్లు గాను మూడు కోట్ల 20 లక్షలు, మూడు కాంపౌండ్ గోడ లకు 40 లక్షలు, మూడు షెల్టర్లకు 30 లక్షల రూపాయలతో, పేస్ 2 కింద 15 సీసీ రోడ్లు గాను 89 లక్షల 50 వేల రూపాయలు, బంటుమిల్లి మండలానికి మొత్తంగా 75 పనులకు గాను నాలుగు కోట్ల 79 లక్షల 50 వేల రూపాయలను మంజూరు చేశారు. అలాగే గూడూరు మండలంలో పేస్ వన్ కింద 57 సీసీ రోడ్లకు గాను మూడు కోట్ల 61 లక్షలు, 5 కాంపౌండ్ వాల్స్ కు 30 లక్షలు, ఆరు షెల్టర్స్ కు 30 లక్షలు, పేస్ 2 కింద 9 సీసీ రోడ్లకు గాను 73 లక్షల 70వేలు, ఒక షెల్టర్ నిర్మాణానికి ఐదు లక్షలు, గూడూరు మండలం కు మొత్తంగా 78 పనులకు గాను నాలుగు కోట్ల 99 లక్షల 70వేలు పనులకు శంకు స్థాపన చేశారు. కృత్తివెన్ను మండలం లోనే పలు గ్రామాల్లో పేస్ వన్ కింద 69 సిసి రోడ్లు గాను మూడు కోట్ల 41 లక్షలు, మూడు కాంపౌండ్ వాల్స్ నిమిత్తం 35 లక్షలు, నాలుగు షెల్టర్లకు గాను 35 లక్షలు, పేస్ 2 కింద 14 సిమెంట్ రోడ్లు గాను 72 లక్షలు, ఒక షెల్టర్ నిమిత్తం ఐదు లక్షలు, కృత్తివెన్ను మండలానికి మొత్తంగా 91 పనులకు గాను నాలుగు కోట్ల 88 లక్షల ను కేటాయించారు. పెడన మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయఉపాధి హామీ పథకం కింద ఫేస్ వన్ కింద కేటాయించిన 39 సిసి రోడ్లు కాను మూడు కోట్ల 8 లక్షలు, మూడు కాంపౌండ్ వాల్ నిమిత్తం 40 లక్షలు, ఆరు షెల్టర్ నిమిత్తం 30 లక్షలు, పేస్ 2 కింద పది సీసీ రోడ్లకు గాను ఒక కోటి 20,000, రెండు షెల్టర్ల నిర్మాణానికి గాను పది లక్షలు, పెడన మండలంలో మొత్తం 60 పనులకు గాను నాలుగు కోట్ల 88 లక్షల 20వేలు రూపాయలకు పల్లె పండుగ కార్యక్రమంలో శంకుస్థాపనలు చేశారు. ఈ రోడ్లన్నీ కూడా 2025 జనవరి కల్లా పూర్తిచేయాలని, అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది ఉగాది కల్లా మరికొన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎప్పటినుంచే కాస్త మొదలుపెట్టామన్నారు. కోట్లాది రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని , చెదురు మొదలుగాఏమైనా ఉన్న వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. తాగునీటి సమస్యను కూడా నియోజకవర్గంలో పూర్తిగా పరిష్కరిస్తానని పల్లె పండుగలో ప్రజలకు హామీ ఇచ్చారు.

### కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ

# తెలుగుదేశం పార్టీ

**పామిడి అక్టోబర్ 29 సూర్యా న్యూస్** కార్యకర్తలకు ఎప్పటికీ అండగాలులు తెలుగుదేశం పార్టీ అని గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు పార్టీ స్థాపిస్తే



మామ అడుగుజాడల్లో నడుచు కుంటు న్నటువంటి నారా చంద్రబాబునాయుడు కూడా కార్యకర్తలను కాపాడుకునే విధంగా సభ్యత్వ నమోదు కన్నుల పండుగ చేయాలని ఆదే శించారు అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే జయరామ్ మరియు పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం ఒకటి రెండవ వార్డులో తెలుగుదేశం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా కేవలం తెలుగుదేశం పార్టీలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ ఏదైనా ఉంటే తెలుగుదేశం పార్టీ అందుకోసమే ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకుంటే నూరు రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షల వరకు ప్రమాద బీమా యాక్సిడెంట్ గా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇచ్చి కార్యకర్తతో పాటు వారి కుటుంబాలు కూడా అండగా నిలవాలని ఉద్దేశంతోనే కార్యకర్తలు నా కుటుంబ సభ్యులనే మాదిరిగా అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ ని తెలియజేశారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శి పసుల శ్రీరాములు, కరూరు శివ శంకర్,రవి, సుంకిరెడ్డి గ్రామస్థులు రంగస్వామి, మండ్ల రాజు,శ్రీరాములు, ప్రసాద్, మారుతి, రంగా, సెక్షవాలి, వై. రమేష్, నరసప్ప, లక్ష్మన్న, లక్ష్మయ్య, మరియు ఐటీడీపి సభ్యులు ఆవుల శివ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల దీక్ష మొదలు

### స్వాములకు 40 రోజులు అన్నదానం చేస్తున్న ఆర్ కె పార్థసారథిరెడ్డి





**సోమందేపల్లి అక్టోబర్ 29 సుర్య న్యూస్** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాముల దీక్షలు మొదలయ్యాయి, మంగళవారం స్థానిక శివానగర్ లోని అయ్యప్పస్వామి దేవాలయంలో దీక్షలు ప్రారంభించారు స్వాములు ఈ సందర్భంగ అయ్యప్పస్వామి విగ్రహనికి పూజలు చేసి, మాల ధరించిన స్వాములు పూజా కార్యక్రమాలను మొదలుపెట్టారు. ఈ సందర్భంగ స్వాములకు 40 రోజు అన్నదానం చేస్తున్న రమాకాంత్ రెడ్డి,కుమారుడు పార్థసారథీరెడ్డి కుటుంబం చల్లగ ఉండాలని, అయ్యప్పస్వాములు దీవించి,అనంతరం బిక్ష మొదలు పెట్టారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు జయచంద్రారెడ్డి, కుళ్ళాయప్ప, సజ్జప్ప, శ్రీనివాసులు, సుధీర్ రెడ్డి ,బ్రహ్మచారీ,విజయ్ కుమార్,నవీన్ లు పాల్గోన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

### వైసీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు

### అధికారం వచ్చిన 4 నెలల్లోనే నియోజకవర్గంలో 30 కోట్ల రూ" అభివృద్ధికి పనులకు శ్రీకారం చుట్టాం : మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి అక్టోబర్ 29 సుర్య న్యూస్** మండల పరిధిలో ని చాకర్లపల్లి గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్లు నిర్మాణాలని



పరిశీలించిన మంత్రి సవితమ్మ,అదేవిదంగా సోమందేపల్లి పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి కొత్తపల్లి క్రాస్ వరకు ఉన్న ఇబ్బందిగా డివైడర్ ను పరిశీలించిన మంత్రి సవితమ్మ, ఈ సందర్భంగా ఎక్కువ వెడల్పుతో డివైడర్ ఉండటంతో స్థానికులు డివైడర్ వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రి సవితమ్మతో విన్నపించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అతి తొందరలోనే డివైడర్ వెడల్పు తగ్గించి సుందరీకరణ చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చిన మంత్రి సవితమ్మ,అదేవిధంగా సోమందేపల్లి మండల కేంద్రంలోని కేజీవీబీ టైప్ 4 పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికై గత నెల క్రితం 31 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేయగా వెంటనే పనులు ప్రారంభించారు.



సమందేపల్లి బీసీ వెల్ఫేర్ హాస్టల్ కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి సవితమ్మ, తొందరగా కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా




మంత్రి సవితమ్మ, మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదని , వైసీపీ నాయకులు దోచుకోవడం



దాచుకోవడానికే సరిపోయిందని మంత్రి సవితమ్మ అన్నారు.రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సవితమ్మ అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చంద్ర, మాజీ మండల కన్వీనర్ డివి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, టీడీపీ నాయకులు ఎస్సి సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, నాగరాజ్ యాదవ్, వడ్డే శివప్ప, అమరప్ప యాదవ్, కొత్తపల్లి బెస్త వేణు,పెద్దకోడిపల్లి మురళి,స్థానిక కూటమి నాయకులు జెబీవుల్ల,నాగరాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

**మహానంది అక్టోబర్ 29 సూర్య న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మహానంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బారావు తెలిపారు.




మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని అంకాలమ్మ గుడి ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యల కు సంబంధించిన అన్ని రకాల ఫిర్యాదులు,ఈ గ్రామ సభలోనే అందజేయచ్చు అన్నారు.అనంతరం రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతులను గ్రామసభలో స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మధు, మండల సర్వేయర్ రఫీ, మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, పాణ్యం ప్రసాదరావు, వీఆర్వో సురేంద్రనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు...

# కనకవీడు విద్యార్థులు ఎంపిక

**నందవరం అక్టోబర్ 29 సూర్య న్యూస్** ఈ నెల 28వ తేదిన కర్నూల్ అవుట్డోర్ స్టేడియం నందు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హాకీ జిల్లా స్థాయి పోటీల్లో నందవరం మండలంలోని కనకవీడు జిల్లా పరిషత్ హైస్కల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు



ఎంపికయ్యారని,పాఠశాల ప్రధానోపధ్యాయులు గౌరమ్మ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ కనబరచి అండర్ 17 విభాగం లో రవీంద్ర, అనసూయ, రూప, అండర్ 14 విభాగం లో ప్రకాష్,శిరీష, శారద,రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని,అన్నారు. భవిష్యత్తులో విద్యతో పాటు క్రీడల్లో ఆసక్తి చూపేలా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయలు జ్ఞానప్రకాష్, రాము, విజయ్, శంకర్, నాగరాజు,కుమార్,వెంకటేష్ దవలేశ్వరి, మీనాక్షి, విద్యార్థులను, పిడి ఈరన్న కు అభినందనలు తెలిపారు రాష్ట్ర స్థాయిలో విజయం సాదించాలిని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన వాడపల్లి వెంకన్న...

# 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### ఆనంద ఉత్సవాలలో అర్చక స్వాములు నాయకులు..పాల్గొన్న ఎమ్మెల్యేలు సుబ్బరాజు బుచ్చిబాబు ,బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం అక్టోబర్29 సూర్య న్యూస్ :** 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు కోనసీమ తిరుమల లో అత్యంత వైభవంగా




















జరిగింది. 21 నుండి మొదలయ్యి 29 వరకు అర్చక స్వాములు వేద పండితులు వేదమంత్రాలతో స్వామివారి బ్రహ్మోత్సవాలు కనులు నిండిగా జరిపించారు. ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ ఆధ్వర్యంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకారంతో ఆలయ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, లోల్ల సర్పంచ్ కాయల జగన్నాథం ఈ తొమ్మిది రోజులు వారి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే కొత్తపేట జనసేన పార్టీ బండారు శ్రీనివాస్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలులో పాల్గొన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించగా, రావులపాలెం సీఐ గబ్బర్ సింగ్ విద్యాసాగర్ ,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆత్రేయపురం ఎస్ఐ



రాము వారి సిబ్బందితో భక్తులకు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత కల్పించారు. ప్రతి ఒక్కరూ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగడానికి సహకరించారు. సూపర్డెంట్ శ్రీనివాస్, రాంబాబు, ఉప కమిషనర్ సూచనల మేరకు బ్రహ్మోత్సవాలు పై ఏర్పాట్లను నిర్వహించారు. ఈ తొమ్మిది రోజులు స్వామివారికి వివిధ పల్లకి సేవా కార్యక్రమాలు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రదర్శించిన డప్పుల వాయిద్యాలు, నాట్య కళాకారులు, తీన్మార్లు, దేవా నీ దేవతల వేషధారణలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చివర రోజు స్వామివారి చక్రస్నానం చేయించడానికి గోదావరి నది ప్రాంతానికి వెంకటేశ్వర స్వామిని తీసుకుని వెళుతుంటే వెనకాల వచ్చే భక్తులు గోవిందా గోవిందా అంటూ మారు మ్రోగించారు, మంగళవారం తొమ్మిదవ రోజు కార్యక్రమంలో ఉదయం 9:01 ని"లకుసంకల్పము,విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, మహాశాంతి హెూమము, మహాపూర్ణాహుతి, అవభృధ స్నానము (చక్రస్నానం) ధ్వజా వరోహణ, నీరాజన మంత్రపుష్పములు, సాయంత్రం 6:30 ని"లకు,విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, మహ దాశీర్వచనము, ఏకాంత సేవ,నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, మొదలగు కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు రెండు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

సూర్య
బుధవారం 30 అక్టోబర్, 2024

# కాల్ మనీ వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య

**28వ తారీకు రాత్రి ఒంటిగంటకు ఆత్మహత్య చేసుకున్న ఫారుక్**

**నంద్యాల టౌన్ అక్టోబర్ 29 సూర్య న్యూస్** నంద్యాల రైల్వే స్టేషన్లో ఆత్మహత్య చేసుకున్న ఫారుక్ కుటుంబానికి కాల్ మనీ వేధింపులు ఎక్కువయ్యి ఆ బాధను తట్టుకోలేక




ఆత్మహత్యకు పాల్పడ్డాడు గత 10సంవత్సరాలు కాల్ మనీ మరుగున పడిపోయింది కానీ ఈరోజు మళ్లీ కాల్ మనీ కి ఒక నిండు ప్రాణం బలి తీసుకోవడం జరిగింది దీనికి ఆదిలోనే అంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ యూనిస్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వానికి ఉన్నతాధికారులకుడిమాండ్ చేయడం జరిగింది వారి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సంఘటనలో ఉన్నదధికారులు వెంటనే స్పందించంలీ ముస్లిం హక్కుల పోరాట సమితి కోరడం జరుగుతుంది అంతేకాకుండా దీనికి బాధ్యులైన వారికి వెంటనే శిక్ష పడేటట్టు చూడాల్సిందిగా ప్రభుత్వ అధికారులను ఎస్ ఎండీ యూనుస్ కోరడం జరిగింది. ఇటువంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా కాల్ మనీ ఇచ్చే వారి మీద డేగ కన్ను పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది పోలీసువారికి గతంలో ఎన్నడు లేని విధంగా మళ్లీ కాల్ మనీ వృక్షము బీజం వేసుకొని దీనికి ఆదిలోనే అంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఎవరైనా బాధ్యులు ఉంటే ఉన్నత అధికారుల సంప్రదించి వల సలహా సూచనలు తీసుకోవాల్సిందిగాపోలీస్ శాఖ వారితో చెప్పిన మీకు న్యాయం జరుగుతుందిమీరు విలువైన ప్రాణాలు పోగొట్టుకొని కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచవద్దు అని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ కోరారు నంద్యాలలో చాలా ప్రజాసంఘాలు ఉన్నాయి. అలాగే నంద్యాల జేఏసీ కూడా ఉంది ముస్లిం అనే కాకుండా మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు వారి సమస్యలు ఏదో ఒక సంఘ నాయకునికి చెబితే వాళ్ళు ఎవరు పరిష్కారం చూపగలరు చచ్చి సాధించేది ఏమీ లేదు దీని అందరూ గమనించి ఆత్మహత్యకు పాల్పడవద్దని మా ముస్లింహక్కుల పోరాట సమితి నుంచి కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీ హక్కుల పోరాట సమితి నంద్యాల టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ గులాబ్ బాషా ఖాజా బాబా సయ్యద్ మాలి అబుబక్కర్ ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ

**మెజర్మెంట్ క్యాంపునకు దాతల ఆర్థిక సహాయం**

**తాళ్ళపూడి అక్టోబర్ 29 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన, పలు వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది




వికలాంగులను విజయవాడ లోని సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ మెజర్మెంట్ క్యాంపుకు దాతల సహాయముతో తీసుకుని వెళ్లి రావడం జరిగింది ప్రక్కిలంక ప్రసన్న పిల్లల హాస్పిటల్ డాక్టర్ భాను ప్రసాద్ 5000 రూపాయలు,చిడిపి గ్రామం మాజీ సర్పంచ్ , గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మంకిన వీరన్న 5000 రూపాయలు, ప్రక్కిలంక శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ యాజమాన్యం గుడా విజయ్ రాజ్ 2000రూపాయలు, %ూా. ా. ా% జోడాల వెంకటేశ్వరరావు 1000 రూపాయలు, డిప్యూటీ తహసిల్దార్ కలెక్టరేట్ ఏలూరు నునావతు శ్రీనివాస్ 1000 రూపాయలు, పాస్టర్ బుజ్జ బాబు 1000 రూపాయలు తాళ్లపూడి తాజ్ దయాగ్నస్టిక్ ల్యాబ్ రజాక్ , తలపూడి సురేష్ సెల్ పాయింట్ సురేష్ అన్న, నందనం ఫౌండేషన్ రవి అన్న, తాళ్లపూడి మోడ్రన్ హొటల్ సొలస ఉమా పూర్ణ క్యాటరింగ్ ఉమా అన్న, వేములూరి రాజ్ కుమార్ , జుజ్జవరపు శ్రీను, నెల్లూరు సుబ్బారెడ్డి , చందు తమ్ముడు హరినాగ్ ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీం సభ్యులు ప్రత్తిపాటి అబెద్నెగో,అనపర్తి రాజు, ప్రభాస్,%ూా. ా. ా% జోడాలా వెంకటేశ్వరరావు , నందన ఫౌండేషన్ రవి అన్న పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ తో భారత్ క్రికెట్

# మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ భేటీ

**కపిల్ ను సన్మానించిన ఎంపి కేశినేని శివనాథ్**

**విజయవాడ అక్టోబర్ 29 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్స్ కోట్ ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసెందుకు వచ్చిన భారత్



క్రికెట్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.. గురునానక్ కాలనీలోని కేశినేని శివనాథ్ నివాసంలో కపిల్ దేవ్ మంగళవారం కలవటం జరిగింది. ఎంపి కేశినేని శివనాథ్ కపిల్ దేవ్ కి సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించటంతో పాటు శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ ఎపి క్రికెట్ కి సంబంధించి కపిల్ దేవ్ తో చర్చించారు. ఎసిఎ అధ్యక్షుడిగా రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే విశాఖ- విజయనగరం మధ్యలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ఎంపి కేశినేని శివనాథ్ , కపిల్ దేవ్ ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు వెళ్లారు.

# ఇది మునిసిపాలిటీ పరిధిలో ఉందా..?

**ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు...ప్రమాదాలకు నిలయాలు**

**గుంతకల్లు అక్టోబర్ 29 సూర్య న్యూస్ :**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గుంతకల్లు పట్టణంలో





కొనకొండ్ల గేట్ భీమా పార్క్ వెనక భాగాన అండర్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో ఇళ్ళ మధ్య చాలా చోట్ల ఖాళీ స్థలాలు ఉన్నాయి.ఖాళీ ప్లాట్లను అధికారులు పట్టించుకోవడం లేదు.వాటిలో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు పెరగకుండా చూసుకోవడం,ప్లాట్ల యజమానుల బాధ్యత నిర్లక్ష్యంచేసే వారికి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిన పుర అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు.ఇటీవల వర్షాలకు నీరు నిలిచి మురుగుగా మారుతోంది. నిల్వ నీటిలో దోమలు ప్రబలుతున్నాయి.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అందరూ పరిశుభ్రత పాటించాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్న అధికారులు ఖాళీ ప్లాట్లలో అపరిశుభ్రత, మురుగు గురించి ఎందుకు పట్టించుకోవం లేదో అర్థం కాని ప్రశ్న.మురుగు నుంచి వెలువడుతున్న దుర్గంధం, అందులో పెరుగుతున్న దోమలతో స్థానికులు జ్వరాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నా అధికారులకు పట్టడం లేదు.వీటిని స్థల యజమానులు స్వంత అవసరాల కోసమో లేదా స్వలాభాల కోసమో కొని అలాగే వదిలేస్తున్నారు.ఆ ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, కంప చెట్లు దట్టంగా పెరిగి ప్రక్కనున్న ఇళ్ళలోకి వ్యాపిస్తున్నాయి.వీటి ద్వారా పాములు ఇళ్లలోకి వస్తున్నాయి.సొంత ఇళ్ళల్లోకి రావాలన్న అక్కడున్న చిన్న పిల్లలు చాలా భయ భ్రాంతులకు గురవుతున్నారు.పాములకు, పందులకు సైతం ఆవాసంగా మారుతున్నాయి. చెట్లు వేపుగా పెరగడం వల్ల గుబురు గుబురుగా చెట్లు పెరగడం వల్ల దొంగల భయం ఎక్కువగా ఉంది. ఇంతకు ముందు చాలా సార్లు స్థల యజమానులకు తెలియజేసినా స్పందించకపోవడం గమనార్హం.ఈ చెట్లు ఉండడం వలన తాగుబోతులకు అడ్డాగా మారాయి.ఇకన్నైనా ఇళ్ళ మధ్య ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి వీటిలో ఉన్న కంపచెట్లను తొలగించి తమను ప్రమాదాల భారిన పడకుండా చూడాలని ఇళ్ళ యజమానులు కోరుకుంటున్నారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

**ఎమ్మెల్యే విజయ్ చంద్ర సౌజన్యం తో వైద్య శిబిరం**

**ఎమ్మెల్యే ఆలోచన పట్ల సర్వత్రా హర్షం**

**పార్వతీపురం అక్టోబర్ 29 సూర్య న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గ శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర సౌజన్యంతో జిల్లా ఏర్పాటు అయ్యాక తొలిసారిగా పోలీసులకు వైద్య శిబిరం




ఏర్పాటు చేయ డం జరిగింది. సమాజంలో పోలీసులు పాత్ర గుర్తించిన ఆయన వారి ఆరోగ్యాన్ని గురించి ఆలోచన చేశారు. అందులో భాగంగా పలు విభాగాలకు చెందిన వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తో మాట్లాడి అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. అందులో భాగంగా తొలి, రెండు రోజులు కు గాను మొత్తం 500 మంది పోలీసులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్య నిపుణులు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే పలువురికి మందులు అందించారు. ఎమ్మెల్యే విజయచంద్ర పోలీస్ లు ఆరోగ్యం పట్ల కనబర్చిన ప్రత్యేక శ్రద్ధ పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అయ్యింది.

# ఉత్సాహంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ అక్టోబర్ 29 సూర్య న్యూస్** బిజెపి సభ్యత్వ నమోదుకు యువత, పెద్దలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు . భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నరిశెట్టి ఆదిశేషు ఆధ్వర్యంలో సిద్ధార్థ కళాశాల వద్ద మంగళవారం నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. సుజనా చేతుల మీదుగా స్థానిక యువత బిజెపి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సుజన చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## మా సొసైటీ నుండి తోలిన ఇసుకను

# మాకే కేటాయించాలి

**జిల్లా అధికారులకు వినతిపత్రం అందించిన సొసైటీ సభ్యులు**

**మణుగూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్:** మా సొసైటీ నుండి డంపింగ్ చేసిన ఇసుకను మాకే కేటాయించాలని సమ్మక్క-సారక్క ట్రైబల్ ఇసుక క్వారీ కాంట్రాక్టు పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షులు తెల్లం వెంకటరమణ సోమవారం గ్రీవిన్స్ లో కలెక్టర్ కు




వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మణుగూరు మండలంలోని చినరావి గూడెం సొసైటీ నుండి డంపింగ్ చేసిన ఇసుకను టిజిఎమ్డీసి ద్వారా 2లక్షల 40 వేల క్యూబిక్ మీటర్లు ఆన్ లైన్ కాగా మిగిలిన ఇసుకను గిరిజనేతరుడు గంట్ల రమేష్ కి దొడ్డి దారిన అప్పగించారన్నారు. సొసైటీ ద్వారా డంపింగ్ చేసిన ఇసుకకు ఆన్ లైన్ గడువు ముగియడంతో 40 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక మిగిలి పోవడంతో దానిని అధికారులు సీజ్ చేయడం జరిగిందన్నారు. సీజ్ చేసిన ఇసుకను అధికారులు దొడ్డిదారిన గిరిజనేతరుడికి కట్టబెట్టారని తెలిపారు. ఓపెన్ టెండర్ పెట్టకుండా గిరిజనేతరుడైన గంట్ల రమేష్ కు ఎట్లా అమ్ముకోవడానికి అనుమతులు ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన ఆర్డరును తీసుకువచ్చి మీ సొసైటీని రద్దు చేపిస్తానని మా సొసైటీ సభ్యులను బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. అంతే కాకుండా కొంతమంది సొసైటీ సభ్యులకు మద్యం, బిర్యానీ లు ఇస్తూ మా మధ్య విబేధాలు సృష్టిస్తున్నాడని వాపోతున్నారు. బెదిరింపులకు పాల్పడుతూ, మా మధ్య గొడవలు పెడుతున్న గంట్ల రమేష్ పై ఎస్సి ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేసి, మా ఇసుక మాకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా సోమందేపల్లి ఆర్టీసీ బస్టాండ్..!

**శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకోని సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న జిల్లా సంబంధిత అధికారులు ,ప్రజా ప్రతినిధులు ..అధికారులు,ప్రజా ప్రతినిధులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**మాకేమి తెలియనట్లుగా వ్యవహారిస్తున్న జిల్లా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**శ్రీ సత్యసాయి బ్యూరో అక్టోబర్ 29 సుర్య న్యూస్ :**





చాలాకాలం క్రితం నిర్మించిన బస్టాండ్ నేడు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరు కున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండల కేంద్రమైన సోమందేపల్లిలో నిర్మించిన బస్టాండ్ నేడు ప్రయాణికులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు.బస్టాండ్ను పూర్తిగా వినియోగంలోకి తేవాలని ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.బస్టాండ్ నిర్మాణం కొన్ని ఏళ్లు అవుతున్న కూడా బస్టాండ్ లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతోంది.కొద్దిపాటిగా నిర్మించిన భవనంలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం చెందుతున్నారు.కియా అనుబంధ సంస్థల కు సంబంధించిన బస్సులకు నిలయమైన సోమందేపల్లి ఆర్టీసీ బస్టాండ్,ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బస్టాండ్ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడా నికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సంవత్సరాలు గడుస్తున్నా బస్టాండ్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అనే చందంగా మారింది. రోజూ ఇతర గ్రామాల నుంచి విద్యార్థులు, ప్రయాణికులు సోమందేపల్లికి రాకపోకలు సాగిస్తున్నారు. చాలా కాలం క్రితం నిర్మించిన బస్టాండ్ వినియోగంలో లేకపో వడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

**ఎన్.రామాంజనేయులు( సోమందేపల్లి)**



**ఇబ్బందులు పడుతున్నాం**

బస్టాండ్లో కనీస సౌకర్యం లేకపోవడం తో ఇబ్బందులకు గురవుతున్నాం. ఆర్టీసీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్ని మార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

**ఏజి.నారాయణస్వామి యాదవ్(సోమందేపల్లి)**



మందుబాబులకు నిలయంగా బస్టాండ్ తరచూ ఏడు గంటల సమయం దాటితే మందు బాబులు జల్సాగా కూర్చొని మద్యం సేవిస్తూ అక్కడే బాటిల్స్ పడేయడం చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసనకు బస్టాండ్ గురవుతోంది. పక్కనే జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ఉండడంతో పిల్లలు దుర్వాసనకు గురవుతోంది.

**గోపాల్ యాదవ్( నక్కల గుట్ట కాలనీ వాసులు )**

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సనమాచార హక్కు చట్టం ప్రజలకు

## వజ్రాయుధం:ఏఓ స్రవంతి

**నందవరం అక్టోబర్ 29 సూర్య న్యూస్** సమాచార హక్కు చట్టం (2005) పై ప్రతి ఒక్కరూ అవగాహను పెంపొందించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి అన్నారు.







మంగళవారం నందవరం లొస్తానిక గ్రామ రైతు సేవా కేంద్రం నందు సమాచార హక్కు చట్టం – 2005 పై రైతులకు, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలోని , సెక్షన్ 4(1)(సి) ప్రకారం కార్యాలయం ఆవరణంలో సమాచారం హక్కు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సమాచార బోర్డులో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి పేర్లు, హెూదా, మొబైల్ నెంబర్లు స్పష్టంగా కనిపించే విదంగా ప్రదర్శించాలని తెలియచేసారు. సెక్షన్ 7 లో దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాల పరిమితిలోగా ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఇబ్బంది లేకుండా సిటి స్కాన్

**జి జి హెచ్ వైద్య పర్యవేక్షకరాలు డా. విశ్వమిత్ర**

**పాడేరు అక్టోబర్ 29సూర్య న్యూస్:** పాడేరు జిల్లా ఆసుపత్రిలో గత కొంత కాలంగా సిటి స్కాన్ సేవలు నిలిచిపోవడంపై ఆసుపత్రి పర్యవేక్షకరాలు డా. విశ్వమిత్ర స్పందించారు.



సాంకేతిక సమస్య వల్ల సిటి స్కాన్ ఈ నెల 19వ తేదీ నుండి పని చేయడం లేదని స్పష్టం చేసారు. ఐతే సిటి స్కాన్ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం కింద ఐఆర్ఐఎస్ (ఇన్ఫెర్ రేడియాలజికల్ అండ్ ఇమేజ్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్) వారు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతానికి సిటి స్కాన్ అవసరమైన రోగులకు వారే స్వంత ఖర్చులతో విజయనగరం తీసుకు వెళ్లి స్కాన్ చేయిస్తున్నారని వివరించారు. ఐఆర్ఐఎస్ వారిని సిటి స్కాన్ వెంటనే మరమ్మత్తు చేయించాలని లేదా కొత్తది ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఐఆర్ఐఎస్ సంబంధిత ఇంజినీర్ ను రప్పించి పరిశీలించగా సిటి స్కాన్ పాడై0దని, ప్రపంచ వ్యాప్తంగా దాని కొనుగోలుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఆలస్యం జరుగుతోందని, ప్రస్తుతం సింగపూర్ లో లభ్యత ఉన్నందున తెప్పించి నవంబర్ మూడవ తేదీన ఇన్స్టాల్ చేసి సేవలందిస్తామని వారు పేర్కొన్నట్లు సూపరింటే0డెంట్ వివరించారు.

## రైతుల తలసరి ఆదాయం పెంపుకు ప్రణాళికలు

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు అక్టోబరు 29 సూర్య న్యూస్:** జిల్లా లో దేశీయ వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు.




రైతుకు వ్యవసాయానుబంధ రంగాలలో రైతుల తలసరి ఆదాయం పెరగాలని స్పష్టం చేసారు. రైతులు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలన్నారు. రైతుల ఆదాయం పెంచడానికి వ్యవసాయానుబంధ శాఖలు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, సెరీ కల్చర్ అధికారులతో మంగళవారం ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతుల తలసరి ఆదాయం, సాగులో ఉన్న భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. వ్యవసాయానికి అనువుగా ఉన్న భూములను గుర్తించాలని అన్నారు. రైతులను రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో చేర్పించాలని అన్నారు. జిల్లా లో మూడు మండలాలను ఎంపిక చేసి వ్యవసాయ పంటలు, ఉద్యానవనాలు, పశు సంపదపై సర్వే చేయాలని సూచించారు. వ్యవసాయానుబంధ శాఖలు సమన్వయంతో రైతులు పొందుతున్న వార్షిక ఆదాయం రానున్న ఐదేళ్లలో రెండింతల పురోగతి సాధించడానికి అవసరమైన కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. మండలాన్ని జోన్గా విభజించి శాంపిల్ సర్వే చేయాలని చెప్పారు. సర్వే క్రమంలో బౌగోళిక వాతా వరణ పరిస్థితులు, నీటి పారుదల సౌకర్యాలు, సంస్థాగత ఆర్ధిక పరిస్థితులు, ప్రగతిశీల రైతులు, సామాజిక వర్గం, వ్యవసాయ భూముల రకాలను గుర్తించాలని చెప్పారు. రైతులందరిని ఒకే గొడుగు కింద ఉండే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో చేర్పించాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో సిపిఓ ఎస్ . ఎస్. ఆర్. కె. పట్నాయక్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి పి. రమేష్ కుమార్ రావు, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు, సెరీకల్చర్ సహాయ సంచాలకులు అప్పారావు, డి. ఎస్. ఓ. వెంకటరావు మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బిట్రగుంటలో రొటీన్ ఓవర్ హాలింగ్ షెడ్

## ఏర్పాటు చేయాలి

**షేక్ నూరుద్దీన్ బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నేత.**

**బిట్రగుంట అక్టోబర్ 29 సూర్య న్యూస్ :** బిట్రగుంట లో ఉన్నటువంటి విశాలమైన 700 ఎకరాల్లో ఆర్ ఓ హెచ్ లేదా పి ఓ హెచ్ లాంటి పరిశ్రమలు ఏర్పాటు అనువుగా ఉంటుందని





బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ అన్నారు. గత 40 సంవత్సరాలు నుండి బిట్రగుంట లో ఉన్నటువంటి లోకో షెడ్ ని తొలగించడం నుంచి ఏదో ఒక రైల్వే పరిశ్రమ ఏర్పాటు చేయాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ప్రధానమైన డిమాండ్ కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రైల్వే అధికారులు, అలాగే జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు, ప్రత్యేక చొరవ తీసుకొని రొటీన్ ఓవర్ హాలింగ్ బిట్రగుంట లోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బోగోలు సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్ఓహెచ్ ను బిట్రగుంట లోనే ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. వేరే ప్రాంతాలకు తరలిపోకుండా జిల్లాకు పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు కృషి చేయాలన్నారు. ఈ ఆర్ ఓ హెచ్ ను బిట్ర గుంటలో ఏర్పాటు చేస్తే నిరుపయోగంగా ఉన్నటువంటి రైల్వే ఆస్తులను సద్వినియోగం చేసుకోవడమే కాక, బిట్రగుంట ప్రాంతం కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. నూతనంగా ఏర్పడ్డ నెల్లూరు జిల్లా, పారిశ్రామికంగా అభివృద్ధికి చెందడానికి అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నాయకులు దాసరి సునీల్, బత్తుల రవిచంద్ర, ఏకే మైకేల్ రాజ్, షేక్ అహ్మద్ భాష సాదిఖ్ బబ్లు, నిజాముద్దీన్, కృష్ణ,సుభాని, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానానికి మించిన దానం అంటూ లేదు

**లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కు జాతీయ సేవా పురస్కారం ...యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ 8వ వార్షికోత్సవం**

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి సి సజ్జనార్**

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 29 సూర్య న్యూస్** మానవుని జీవితంలో రక్తదానానికి మించిన దానమంటూ ఏది లేదని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి సి సజ్జనార్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఎనిమిదో వార్షికోత్సవంను సుందరయ్య తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియం హైదరాబాద్ లో యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఎనిమిదో వార్షికోత్సవం ఫౌండర్ జె బి బాలు భద్రాది కొత్తగూడెం అధ్యక్షతన నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి వివిధ రాష్ట్రాల రక్త సహాయం చేస్తున్న యువకులు పాల్గొన్నారు. అందులో భాగంగా గుంతకల్లు పట్టణానికి చెందిన లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రంజాన్ తో పాటు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ యాక్టివ్ నెంబర్ టంగుటూరి రోషన్ పాల్గొన్నారు. 18 సంవత్సరాల పుట్టినప్పుడు నుండి టంగుటూరి రోషన్ 16 సార్లు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన సందర్భంగా జాతీయ పురస్కార అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం గుంతకల్లులో లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ విలేకరులతో మాట్లాడుతూ తాము బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజేషన్ ద్వారా అత్యవసర సమయాల్లో వివిధ రకాల రక్తం బ్లడ్ రోగులకు అందజేసి






ప్రాణాలను కాపాడినట్లు తెలియజేశారు. దీంతో గుర్తించిన జాతీయ సంస్థ తమను సన్మానించి యంగ్ ఇండియన్ జాతీయ సేవా పురస్కారం అవార్డులను ఐపీఎస్ అధికారి విఎస్ సజ్జనార్ చేతుల మీదుగా అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. దీంతో తమకు మరింత బాధ్యత అప్పగించినట్లు ముందుకు అందరి సహకారంతో ఇంకా ఎక్కువగా బ్లడ్ను అందజేసి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని రంజాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### రహస్యంగా గుట్టుగా బీజేపీ గోపాలపురం

## నియోజకవర్గ సమావేశం

**దేవరపల్లి అక్టోబర్ 29 సూర్య న్యూస్** గత యాభై రోజులు పైబడి జరుగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రాతినిధ్యం వహించకుండా పార్టీ కోసం పనిచేయాల్సిన



సందర్భంలో ఎక్కడా తను పాల్గొనకుండా విజయవాడలో ఉంటూ అప్పుడప్పుడు పార్టీ లో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి మీటింగ్లకు నాయకులు వచ్చినపుడు మాత్రమే బీజేపీ పార్టీ మీటింగ్ లకు హాజరవుతున్న గోపాలపురం నియోజకవర్గకన్వీనర్ మైలు శ్రీనువాసు (ద్వారకాతిరుమల మండలం) ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి తెలియకుండా మరియు నియిజకవర్గంలో ని నాలుగుమండలాల్లో పార్టీ లో రాష్ట్ర జిల్లా మండల భాద్యతలు గల పలువురు సీనియర్ నాయకులకు చెప్పకుండా తన వ్యక్తిగత నిర్ణయంతో తనకు సన్నిహితులైన అతి కొద్ది మంది తో గోపాలపురం నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదు సమావేశం ను అత్యవసరసమావేశంగా నియోజకవర్గ కేంద్రం లేదా మండల కేంద్రంలో నిర్వహిం చవలసిన అతిముఖ్యమైన సమావేశం ను దేవరపల్లి మండలం మారుమూల గ్రామమైన యాదవోలులో నిర్వహించడంపై పలువురు పార్టీలోని నాలుగు మండలాలలోని రాష్ట్ర జిల్లా మండల బాధ్యత గలిగిన సీనియర్ నాయకులు అసహనం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గోపాలపురం నియోజకవర్గం కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు పార్టీ కార్యక్రమాలను బాధ్యతగా నిర్వహించని ఈ నియోజకవర్గ కన్వీనర్ ఇపుడు నియోజకవర్గ సభ్యత్వాలు 11000 పైబడిన వెంటనే ఇపుడు వచ్చి ఆ ఘనత తనదే నని పార్టీ అదిష్టానాన్ని, కేడర్ ను నమ్మించే ప్రయత్నం చేయడం కొరకు పార్టీ లోని ఇన్ని సంవత్సరాల నుండి కష్టపడి పని చేసిన మరియు ఇపుడు కష్టపడి సభ్యత్వాలు చేయించిన కార్యకర్తలు, నాయకుల ను సంప్రదించకుండా తగు సమాచారం ఇవ్వకుండా నియంతృత్వ పోకడల తో కన్వీనర్ మైలు శ్రీనివాసు ఈసమావేశమును రహస్యముగా నిర్వహించడం, దానికి పార్టీ లోని ఆదిష్టానంలో కొందరు ఈ అనైతిక సమావేశానికి మద్దతు ఇవ్వడం నియోజకవర్గ మొత్తం గా వందలసంఖ్యలో కార్యకర్తలు నాయకులు ఉండగా అతి ముఖ్యమైన ఈ సమావేశాన్ని కేవలం 18 మంది తో నిర్వహించి ముగించ డం జరిగినది అని గోపాలపురం నియోజక వర్గ బీజేపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు అసహనం వ్యక్తం చేస్తూ ఈ సమావేశమునకు దూరముగాఉన్నట్టు తెలుస్తుంది.

### సిపియం పోరాట ఫలితంగా

## ఎటియం ప్రారంభం



**చిలమత్తూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్ :** మండల కేంద్రం లో గత కొంతకాలం గా బ్యాంకు ఉన్న ఎటియం అందు బాటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో సిపియం అధ్వర్యంలో ఎస్. బి.ఐ.బ్యాంకు ముందర ఆందోళన చేశారు, స్పందించి ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ గండి కోటా అనిల్ కుమార్ వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడి ఎటియంను సిపియం నాయకుల అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం సిపియం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గోన్నరు.

## కబ్జాదారులు గుండెల్లో రైళ్లు..!

**శభాష్ ఈవో అంటున్న గ్రామ ప్రజలు..?**

**పామిడి అక్టోబర్ 29 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మండల ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో కనిగిరి ఎరుగని





రీతిలో ఈవో పని చేస్తూ ప్రజల అభిమానం పొందుతున్నటువంటి ఈ వో గోపాల్ ని గ్రామ ప్రజలు శభాష్ ఈఓ అంటున్నారు. ఎందుకంటే గత కొన్ని సంవత్సరాల నుండి ఎవరు కూడా రోడ్డు విస్తరణ చేయకుండా తూతూ మంత్రంగా పనిచేసే ప్రజలకు ఇబ్బందులు పెట్టడమే గాక కొంతమంది. పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి రోడ్డుపై దాదాపు నెలకు 30వెల నుంచి 40 వేల వరక తీసుకున్నారు ఇప్పుడు మాత్రం రోడ్డు విస్తరణ చేయమనేటప్పుడు చాలామంది కొంతమంది ప్రజాప్రతి నిధులు అండతో ఏకంగా ఇష్టారాజ్యంగా బాడుగలు తీసుకుని జల్సాలు అలవాటు పడి వీధి రౌడీల్లా వహించేవారు సాయి హాస్పిటల్ దగ్గర నుంచి కొండాపురం రోడ్లో వరకు రోడ్డు విస్తరణ చేస్తే ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా పోవడమే గాక ఆర్టీసీ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు కూడా సంతోషపడతారు. ఎందుకంటే ఆ కొంచెం స్థలంలోనే రోడ్డుపైనే బాడుగలు పెట్టుకునేది గాక ఇప్పుడు రోడ్డు విస్తరణలో తీసేయమంటే చాలామంది గుసగుసలాడుతున్నారు అవేమీ పట్టించుకోకుండా ఈవో తన పని తను చేసుకుంటూ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. ఏది ఏమైనా ఇలాంటి ఇవో ఉండటం వలన పట్టణాభివృద్ధి కచ్చితంగా జరుగుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాలల చట్టాలపై అవగాహనా సదస్సు

**జగ్గయ్యపేట అక్టోబర్ 29 సూర్యన్యూస్** చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో మంగళవారం బేటీ బచావో బేటి పడావో మరియు




బాలల చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. సామర్థ్యం పెంపుదల గురించి దుర్గాప్రసాద్ తెలియజేసారు. బాల్యవివాహాలు వలన జరిగే అనర్థాలు,ఫోక్సో చట్టం పిల్లల చట్టాలపై హక్కులపై అవగాహన, ఎవరికైనా అపాయంలో ఉన్నప్పుడు వాళ్లకి షెల్టర్ ఇచ్చే విధానాన్ని గురించి చందన వివరించారు. టాటా ట్రస్ట్ నుంచి మాధురి బరువు తక్కువ పిల్లల యొక్క పెరుగుదల గురించి,వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ నాగమణి మరియు ఆఫీస్ స్టాఫ్ సూపర్వైజర్స్, మరియు అంగన్వాడీ కార్యకర్తలు,ఆశాలు,ఎంఎస్ కే లు పాల్గొన్నారు.

# అఖండ గోదావరి పుష్కరాలు 2027 కు ఇప్పటినుంచే సమగ్ర ప్రణాళిక

**ఏపీ విజన్ 2047 తరహాలోనే, విజన్ 2027 గోదావరి పుష్కరాలకు సన్నద్ధం**

**కార్యాచరణ పై విడివిడిగా శాఖల అధికారులతో సమీక్ష ...కలెక్టర్ ప్రశాంతి, కమీషనర్ కేతన్**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 29సూర్య న్యూస్:** అఖండ గోదావరి పుష్కరాలు 2027 ను దృష్టిలో పెట్టుకొని జిల్లాను యూనిట్ గా పరిగణన లోకి తీసుకొని సమగ్ర అభివృద్ధి తో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు ప్రాథమిక సమావేశా న్ని నిర్వహించుకోవడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటో గ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.






రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ సీతానగరంలోని ముని కోడలి ఘాట్ ను దేవాన్ష్ ఘాట్ గా చంద్రబాబు నాయుడు నామకరణం చేశారన్నారు. పుష్కర సమయం లో మునులు పుణ్య స్నానం చేసే యాత్రికులు ఆ ఘాటును సందర్శించే విధంగా ఆధునికరించాలని ఆయన సూచించారు. సీతా నగరం ప్రాంతంలో ఎనిమిది పుష్కర ఘాట్లు ఉన్నాయని వీటిని అభివృద్ధి చేయాలన్నారు. స్వయంభూగా వెలసిన కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి చేయాలని కోరారు. పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారుల విస్తరణతో పాటు డ్రైనేజీ సదుపాయం కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ 2027 సంవత్సరంలో నిర్వహించే పుష్కరాలకు సంబంధించి నగరంలో పేస్ వన్ లో చేపట్టబోయే చేపట్టవలసిన పనులకు సంబంధించి సమన్య శాఖల వారి ఏ ఏ పనులను చేపట్టాలనే ప్రతి అంశాన్ని శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, మునిసిపల్ కమీషనర్ కేతాన్ గార్గ్, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామ కృష్ణ, ఆర్ డి ఒ లు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, టూరిజం ఆర్డి వి. స్వామి నా యుడు, డీఎస్పీ లు దేవ కుమార్, భవ్య కిషోర్, ఆర్ ఎం సి అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 30 అక్టోబర్, 2024

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**చర్ల శాఖ కార్యదర్శి డి.హెచ్.ఎన్. వర్మ**

**చర్ల అక్టోబర్29 సూర్య న్యూస్ :** ఇందిరమ్మ రాజ్య నిర్మిస్తామని నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపే నాయకులు ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను




పారదర్శకంగా నిర్వహించాలని చర్ల శాఖ నూతన కార్యదర్శి దొడ్డి హరి నాగవర్మ అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ స్వరాజ్యం నిర్మించాలని ఆయన కోరారు. మంగళవారం స్థానిక బిఎస్ రామయ్య భవన్లో బి నవీన్ అధ్యక్షతన జరిగిన చర్ల ద్వితీయ శాఖా మహాసభ లో ఆయన మాట్లాడారు. తొలుత ద్వితీయ శాఖ మహాసభను ఉద్దేశించి మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అలసత్వం వహించొద్దని ఆయన సూచించారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి విద్యా వైద్యం సక్రమంగా అందే విధంగా చూడాలని ఆయన సూచించారు మరో సీనియర్ కామ్రేడ్ కొంగు రమణారావు మాట్లాడుతూ తాగు సాగునీరు విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కేస్తున్నారని అది సబబు కాదని ఆయన హెచ్చరించారు. ఎన్నో పోరాటాల ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను నిలబెట్టుకోగలిగామని కానీ ఆ సిహెచ్ సి లోకి చాలినంత వైద్య సిబ్బందిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే నిర్మించి పోస్టుమార్టం గది ప్రారంభానికి నోచుకోవటం లేదని, లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటిని ప్రారంభించడానికి ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదని ఏజెన్సీ ప్రాంతం అంటే ఇటు అధికారులకు అటు ప్రజాప్రతినిధులకు చులకనగా ఉందని ఇకనైనా ఏజెన్సీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మచ్చ సూచించారు. ఈ కార్యక్రమంలో రసాయ కార్మిక సంఘం కార్య దర్శి బందెల చంటి, సిఐటియు నాయకులు పామారు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా

## పేరాబత్తుల రాజశేఖరం

**కొవ్వూరు/తాళ్ళపూడి అక్టోబర్ 29 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




ఆశీస్సులతో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరంని నియమించటం జరిగింది కావున మా అభ్యర్థన మేరకు మీలో ఎవరన్నా గ్రాడ్యుయేట్ పూర్తిచేసి మీ ఓటును ఇంకా రిజిస్టర్ చేయించలేని వారు ఇంకనూ ఎవరైనా ఉంటే రాబోవు వారం రోజుల్లోనూ ఇంకా ఎక్కువమంది పట్టభద్రులను విరివిగా జాయిన్ చేయించాలని కృత నిశ్చయంతో మేము ముందుకు సాగుతున్నాం అని కనుక మీ ఓటును మేము నమోదు చేయిస్తాము అంటు మీకు ఓటు రిజిస్టర్ చెయ్యడానికి కావలసిన సర్టిఫికెట్ అన్ని రెడీ చేసి మమ్మల్నిఈ నంబర్స్ లో అనగా పేరాబత్తుల శ్రీ ప్రసాద్ 9505800678 సంప్రదించండి అని మేము పూర్తి చేస్తాముఅని తెలిపారు.కనుక ఓటరు గా నమోదు అవ్వలేని గ్రాడ్యుయేట్లందరు వినియోగించుకోవాలని తెలియజేశారు .


### ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్మెంట్

## భూములకు రక్షణ కల్పించండి

**క్రిష్ణగిరి మండలం తాసిల్దార్ కు బాధితులతో కలిసి వినతి పత్రం**

**ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 29 సూర్య న్యూస్** నిరుపేద దళితులకు ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ కోరారు. మంగళవారం క్రిష్ణగిరి మండలం మాదాపురం గ్రామంలో సర్వే నెంబర్ 759/1%ఋ% విస్తీర్ణం ఐదు ఎకరంల భూమిని మాదిగ భాస్కర్ కు ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా డి పట్టా మంజూరు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి రెవెన్యూ రికార్డుల నందు నమోదు చేశారన్నారు.ఈ భూమిని ఆధిపత్య కులానికి చెందినవారు ఆక్రమించుకొని దౌర్జన్యంతో సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు.అక్రమార్కులను సాగు నుండి తొలగించి పట్టాదారులైన బాధితులకు తక్షణమే క్రిష్ణగిరి మండలం తాసిల్దార్ , మాదిగ భాస్కర్ కు ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా కేటాయించిన భూమికి మండల సర్వేయర్ ద్వారా సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరుతూ డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాదాపురం గిడ్డయ్య మాదిగ, బాధితురాలు మాధవి మాదిగ ,గిడ్డమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### దీవాలి విత్ మై భారత్ లో కూరగాయల

## మార్కెట్ లో స్వచ్ఛ భారత్

**ప్రొద్దుటూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్** మన చుట్టూ ఉన్న పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలి దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పొద్దుటూరు




మున్సిపల్ కమిషనర్ మల్లి కార్జునా అన్నారు. భారత ప్రభుత్వము యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా వికషిత పౌండేషన్ ఆధ్వర్యంలో దివాలి విత్ మై భారత్ అనే స్వచ్ఛత ప్రోగ్రాంను పొద్దుటూరు స్థానిక కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునా,ఒంటెరు శ్రీనివాసుల రెడ్డి, వికషిత పౌండేషన్ శూలం లక్ష్మీ దేవి డాక్టర్ నరసింహ, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ రాణి ,తిరుమల దేవి డిగ్రీ కాలేజ్, వేదవ్యాస డిగ్రీ విద్యార్థులతో కలసి కూరగాయల మార్కెట్ పరిసరాల ప్రాంతాలను శుభ్రపరచారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వి సుబ్బరాయుడు,జూటూరు విజయ్ కుమార్, వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ హరి నారయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గౌరి శంకర్, రాణి తిరుమల డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి వేదవ్యాస డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామలక్ష్మి రెడ్డి వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

### అకాల వరదాలతో నష్టపోయిన రైతులందరికీ

# ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 29 సూర్య న్యూస్** అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందజేయాలని ఏంటి అది జిల్లా డివి డిమాండ్ చేశారు సిపిఎం వత్సవాయి మండల కమిటి సమావేశంలో డి వి. కృష్ణా మాట్లాడుతూ వత్సవాయి మండలం అనేక గ్రామాల్లో వరదల కారణంగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ కూడా ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ డిమాండ్ చేశారు ఇటీవల వచ్చినటువంటి వరదల వల్ల రైతులు తమ భూముల్లో ఇసుక మేట వేసి దెబ్బతిన్నారని అలాగే పంట కోల్పోయారని పొలాల్లో ఇసుక మేటలు వచ్చి తీసుకోవాలంటే చాలా ఖర్చుయితున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు ప్రభుత్వం బాధితుల కుటుంబానికి పంట నష్పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి%చీజు% శ్రీనివాస్




జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ సైదులు, మండల కార్యదర్శి టి.రమేష్, సిహెచ్.హనుమంతరావు బి.రాము కె.కొండయ్య ఎస్.రవి,పి.కోటేశ్వరరావు ఆర్.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ ను సద్వినియోగం చేసుకోండి

**చిన్నగొట్టిగల్లు తాశీల్దార్ జనార్ధన్ రాజు**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 29 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లను సద్వినియోగం చేసుకోవాలని చిన్నగొట్టిగల్లు



మండల తహసిల్దార్ జనార్ధన్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక విలేఖర్ల సమావేశంలో తాహసిల్దార్ జనార్ధన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దీపావళి పండగ కానుక సందర్భంగా ఉచిత గ్యాస్ దీపం పథకం కింద అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఆధార్ కార్డు, తెలుపు రేషన్ కార్డ్, అనుసంధానంతో చేయబడిన బ్యాంక్ ఖాతా నెంబర్ మరియు గ్యాస్ నంబర్ బుక్ వివరాలు కలిగిన దీపం పథకం కింద ఉన్న లబ్ధిదారులు అర్హులన్నారు.అర్హులైన వారి జాబితాల వివరాలు సంబంధించిన గ్యాస్ ఏజెన్సీల వద్ద పొందుపరిచారని అన్నారు. అక్టోబర్ 31వ తేదీన గ్యాస్ ను డెలివరీ చేసుకుంటున్న లబ్ధిదారులుకు 48 గంటల లోపు ప్రభుత్వం అందించే సబ్సిడీని ఆయా లబ్ధిదారుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.దీపం పథకం కింద ఉన్న లబ్ధిదారులే ప్రభుత్వం అందించే ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులని అన్నారు.ప్రభుత్వం అందించే ఉచిత గ్యాస్ 1ఏప్రిల్ నుండి జూలై వరకు,2 ఆగస్టు నుండి నవంబర్ వరకు 3డిసెంబర్ నుండి మార్చి వరకు ఏడాదిలో మూడు దఫాలుగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారికి ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఆయా సచివాలయాలలో నమోదు చేసుకోవాలని చిన్న గొట్టిగల్లు తాసిల్దార్ తెలిపారు.

### స్కూల్ గేమ్స్ జాతీయ బాక్సింగ్ పోటీలకు

## ఏఎంజీ విద్యార్థుల ఎంపిక

**చిలకలూరిపేట అక్టోబర్ 29సూర్య న్యూస్** ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఏఎంజీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు స్కూల్ గేమ్స్ జాతీయ బాక్సింగ్ పోటీలకు



ఎంపికయ్యారు. అండర్ 19 విభాగంలో బాల, బాలికలకు రాష్ట్ర స్థాయిలో విజయవాడలోని కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 27 నుండి 29 వరకు పోటీలు జరిగాయి.ఈ పోటీల్లో ఏఎంజీ విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. కాగా బత్తుల అమృతమయి, కాకి అభిషేకులు బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.వీరిద్దరూ త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని బాక్సింగ్ లో తలపడనున్నారు. వీరితోపాటు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న పోట్ల గోపి , సింధులు రజిత, హేమీమా సాధనలు కాంస్య ప తకాలు సాధించారు.ఈ పోటీలలో గుంటూరు జిల్లా ఓవరాల్ చాంపియన్షిప్ రన్నర్స్ సాధించేందుకు విశేష కృషి చేశారు. వీరిని ఏ ఎం జి సంస్థ డైరెక్టర్ అరుణ్ కుమార్ మహంతి ,ఉపాధ్యక్షులు ఎడ్విన్ పాల్, అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహ రావు , పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ కుమార్ ,జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాలరావు , శాప్ బాక్సింగ్ కోచ్ విశ్వనాథ్, ప్రిన్సిపాల్ కృపాదానం, పిఈటిలు కె .రాజు ,రాజేష్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

### సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ప్రజలకు

## మౌలిక వసతులు కల్పించాలి

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 29 సూర్య న్యూస్** పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ప్రజలకు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే అధికారులు ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ధర్నా




నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ప్రజలకు వసతులు కల్పించేందుకు జీవో విడుదల చేసిందని తెలిపారు. కానీ ఎమ్మిగనూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ అధికారి శ్రీనివాస్ గారు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు పని నిమిత్తం విచ్చేసిన ప్రజలకు కనీసం తాగునీటి సౌకర్యం, కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని అన్నారు. రిజిస్టర్ కార్యాలయం దగ్గర మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్లపై వరకు తమ వాహనాలను నిలబెట్టుకునేటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దీని ద్వారా మెయిన్ రోడ్డు పై వెళ్లేటువంటి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలియజేశారు. తక్షణమే సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని కోరారు. కావున జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఎమ్మిగనూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ప్రజలకు అవసరమైన త్రాగునీరు, కుర్చీలు మరియు మరికొన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు, ఏఐకేఎంఎస్ నాయకులు రాజు,అంజి,ఎల్లప్ప,మనోజ్,దినకర్, భాస్కర్,ఖాజా,రాముడు మరియు తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలగిరి ఆలయంలో

## లైసెన్స్ హక్కుల వేలం

**జగ్గయ్యపేట అక్టోబర్ 29 సూర్యన్యూస్** తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు సంబంధించిన వివిధ లైసెన్స్ హక్కులకు మంగళవారం నందిగామ డివిజన్ తనికీదారు పవన్ కళ్యాణ్ పాటదారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు.పూజలదొడ్డి యందు పూజా సామాగ్రి అమ్ముకొని హక్కు లైసెన్స్ కు రూ.8,05,000, పొంగల్ షెడ్డు యందు గ్యాస్ రుసుము వసూలు చేసుకుని




లైసెన్స్ హక్కుకు రూ110000,భక్తులు సమర్పించు పాలు బియ్యం, నెయ్యి వగైరాలు ప్రోగు చేసుకొని హక్కు లైసెన్స్ 13,60,000 వెరసి.22,75,000 ఆదాయం చేకూరింది.ఇది గత సంవత్సరం కంటే రూ.150000 ఆదనమని ,మిగిలిన లైసెన్సు హక్కులకు పాటదారులు ఎవరు ముందుకు రానందున వాయిదా వేయడం జరిగినదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంకెటియన్ వరప్రసాద్ తెలియజేశారు.

### ఇసుక మేటలు మరియు కొట్టుకుపోయిన భూములకు....

# పూర్తిస్థాయిలో రైతులకి నష్టపరిహారం ఇవ్వాలి

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 29 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇటీవల వచ్చిన వరదలలో ఇసుక మేట వేసిన పొలాలు భూమి కోతకు గురైన వ్యవసాయ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం గురించి నందిగామ ఆర్.డి.ఓ కి మంగళవారం వినతి పత్రం ద్వారా అందజేసిన నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలియజేస్తూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో కృష్ణానది ఒక ప్రక్క పాలేరు మునేరు కూచివాగు కట్టలేరు వైరా ఏర్లు వివిధ మండలాలలో ప్రవహిస్తూ ఉండటం వల్ల ఆగష్టు నెలాఖరుకు కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ఖరీఫ్ వరినాట్లు ముమ్మరంగా వేసి పత్తి, మిర్చి పెద్ద మొత్తంలో సాగు చేస్తున్న నేపథ్యంలో ఈ అకాల వరదలు రైతలను తీవ్రంగా నష్టపరిచాయి. రైతులు కోలుకోలేని పరిస్థితులలో ఉంటే పంట నష్టపరిహారం కూడా కొంతమంది రైతులకు ఇప్పటి వరకు అందలేదు. ఎన్యూమరేషన్ మరలా చేయించి గ్రామ సభల ద్వారా నష్టపోయిన ప్రతి రైతుకు



నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలిఅని, జగ్గయ్యపేట మండలంలో 430 ఎకరాలు వత్సవాయి మండలంలో 230 ఎకరాలు, పెనుగంచిప్రోలు మండలంలో 311 ఎకరాలు, నందిగామ మండలంలో ఉన్న జగ్గయ్యపేట నియోజకవర్గం పది గ్రామాలలో 110 ఎకరాలు- మొత్తం 1081 ఎకరాలలో భూమి కోతకు గాని, ఇసుక మేట వేయటం గాని జరగటం ద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.కావున మేటలు వేసిన పొలాలకు ఎకరంకు ఒక లక్ష రూ౹ఎలు చొప్పున నష్ట పరిహారం, మిషన్తో లోడింగ్ చేయించుకొనే అవకాశం రైతులకు ఇవ్వాలి మరియు ఇంకా నష్టపరిహారం రాని రైతులకు తిరిగి రీ ఎన్యూమరేషన్ నిర్వహించి వారికి కూడా ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు మార్కపూడి గాంధీ, రమాదేవి, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, జడ్పిటిసి ఏసుపోగు దేవమణి, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు నివాళులర్పించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల అక్టోబర్ 29 సూర్య న్యూస్** మండలం లోని శిరగవాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డీ వెంకట రామప్ప గుండెపోటుతో మృతిచెందారు,మంగళ



వారం వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు, తెలుగుదేశం పార్టీ జెండా కప్పి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఘనంగా నివాళులు అర్పిం చారు , ఈ సందర్భంగా వారి కుటుంబం సభ్యులను ఓదారుస్తూ అ ధైర్య పడకండి పార్టీ మేము అండగా ఉంటామని మీకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటామని అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం నుమంత్రి సవితమ్మ అందజేశారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, కసిరెడ్డిపల్లిరాజా రెడ్డి,నిడిమామిడి,బిజెపి నాయకులు బొట్టు శ్రీనివాసులు,లక్ష్మీ నారాయణ,పచ్చ అశోక్, నరేంద్ర,తో పాటు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 31 వ తేదీన కర్నూలు జిల్లా
## సీనియర్ షూటింగ్ బాల్ జట్టు ఎంపికలు

**కర్నూలు స్పోర్ట్స్ అక్టోబర్ 29సూర్య న్యూస్** పట్టణం లోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో కర్నూలు జిల్లా సీనియర్ బాలుర మరియు బాలికల జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 31 వ తేదీన (గురువారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి నాగరాజ్ తెలిపారు.పోటీలలో విజేతలకు బహుమతులతో పాటు క్రీడా నైపుణ్యం కనబరచి జిల్లా జట్టుకు ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆసక్తిగల క్రీడాకారులు గురువారం ఉదయం 9:30 గంటలకు హాజరు కావచ్చునని తెలిపారు.

### ఇల్లందు సబ్ జైలును సందర్శించిన
## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 29 సూర్య న్యూస్** ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం పలు రికార్డులు తనిఖీ చేసినారు.ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు.ఖైదీలు ,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని సందర్భంగా వారు తెలిపినారు.ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు సబ్ జైల్ సూపరిడెంట్ ఎన్. చంద్రశేఖర్,సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ ,సాంబ ,దుదియా ,లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తీక్,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**


**సుజాతనగర్ అక్టోబర్ 29 సూర్య న్యూస్** పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు.



సుజాతనగర్ మండల కేంద్రంలో లైసెన్సు పత్తికొనుగోలు కేంద్రాలను మంగళవారం అయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా గ్రామీణ ప్రాంతాల్లోనే అనుమతిపొందిన కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని, కేంద్రం నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడొద్దన్నారు. కేంద్రాలకు తీసుకువచ్చిన పత్తిని ప్రభుత్వ మద్దతుధరకు కొనుగోలు చేయాలనీ, నాణ్యత పేరుతో మోసానికి పాల్పడితే ఫిర్యాదు చేస్తామన్నారు.కాంగ్రెస్ జిల్లా నాయకులు టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, భూక్య దస్రు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, మల్లేష్, భూక్యా శ్రీను, గణేష్, దండు సురేష్, భీమ్లా, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రక్తం ఇస్తూ జీవించండి...
## పోయే ప్రాణాలు కాపాడండి

**గుంతకల్లు అక్టోబర్ 29 సూర్య న్యూస్ :** సమాజంలో జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అమోఘం గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు





మంగళవారం సాయంత్రం జనవిజ్ఞాన వేదిక మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహను పెంపొందించుకొని సమాజంలో సేవలందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుంతకల్లు తహసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. జనవిజ్ఞానవేదిక స్వచ్ఛంద సేవా సంస్థ సుదీర్ఘకాలంగా కళాశాలలో రక్త సహాయ కార్యక్రమాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ రక్తదాతలుగా తీర్చిదిద్దుతున్న తీరు అమోఘమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.... 18 సంవత్సరాల వయసు నిండిన యువతి, యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి సంవత్సరానికి నాలుగు సార్లు చొప్పున స్వచ్ఛందంగా రక్తదానం చేయొచ్చునని రక్తదానం సామాజిక బాధ్యతగా భావించాలని 10 లక్షల యూనిట్లు రక్తం అవసరం అవుతుండగా కేవలం నాలుగు లక్షల యూనిట్లు మాత్రమే అందుబాటులో కావున యువకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్లడ్ గ్రూపింగ్ నిర్ధారించుకొని రక్తసహాయ బృందాలుగా ఏర్పడి రక్తం కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత యువత పైన ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా గుంతకల్లు తహసిల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ గుర్తింపు వచ్చిన సందర్భంగా తహసీల్దార్ రమాదేవి ని సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాలబాయి, జనవిజ్ఞాన వేదిక నాయకులు చంద్రశేఖర్,చొక్కా సునీల్,లక్ష్మీ ప్రసాద్ యాదవ్,నజీర్,నవాజ్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శివప్రసాద్,రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పొలం పిలుస్తుంది ఎంతో ఉపయోగపడుతుంది: ఏవో రాజారావు

**గోపాలపురం అక్టోబర్ 29 సూర్య న్యూస్:** రైతు క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకోవడానికి పొలం పిలుస్తుంది ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి బి రాజారావు తెలిపారు. మంగళవారం మండలంలోని దొండపూడి, రాజంపాలెం గ్రామాలలో వ్యవసాయం, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ సిహెచ్ వి నరసింహారావు మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటలకు సంబంధించి తగు జాగ్రత్తలు చూసుకోవాలని, భూమి స్థితిగతులను బట్టి పంటలను సాగు చేసుకోవాలన్నారు. భూసార పరిరక్షణ లో నేల ఆరోగ్యాన్ని బట్టి సేంద్రియ , రసాయన ఎరువులను సమపాళ్లల్లో వినియోగించడం వల్ల ఖర్చు తగ్గటంతో పాటు నికర ఆదాయం, నాణ్యమైన పంటలు దిగబడిన పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సమగ్ర సస్యరక్షణలో పంటలు మార్పిడి, సమగ్ర నీటి యాజమాన్యం, సమగ్ర పంటల యాజమాన్యం, సమగ్ర భూ రక్షణ పద్ధతులు పాటించాలని వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తేవడంలో డ్రోన్ వినియోగం ఉపయోగపడుతుందని తెలిపారు. ఏరువాక కేంద్రం ద్వారా రైతులకు నూతన వంగడానికి సంబంధించిన రకాలను మినీ కిట్ల రూపంలో ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి ఉన్న రైతులు ముందుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోకుండా ప్రభుత్వ నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల్లో విక్రయించాలని ఈ ప్రభుత్వం 24 గంటల లోపుగా రైతులకు ఖాతాల్లో ధాన్యపు సొమ్మును జమ చేస్తుందని తెలిపారు. రసాయినిక ఎరువులు



పురుగుమందుల వినియోగాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని , కుటుంబ అవసరాలకు అవసరమైనటువంటి ధాన్యం కూరగాయలను ప్రకృతి వ్యవసాయం పద్ధతుల ద్వారా పండించుకోవాలని, ఖర్చు తగ్గటంతో పాటు మన ఆరోగ్యం బాగుపడుతుందని ప్రకృతి వ్యవసాయం గూర్చిన విషయాలను రాజ్యలక్ష్మి తెలిపారు. పశుసంవర్ధక శాఖ సంబంధించి పాడి ఉన్నటువంటి రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు అర్హత గల రైతులకు 40 వేల నుండి 80,000 వరకు సిబిల్ స్కోర్ ప్రకారంగా ఈ కార్డు మంజూరు చేస్తున్నట్లు డాక్టర్ ధరీన్ తెలిపారు. కృత్రిమ గర్భాధారణ ద్వారా ఆడదూడలు మాత్రమే పుట్టే విధంగా ఉపయోగపడే పశు వీర్యము అందుబాటులో ఉందని ఆసక్తి ఉన్నటువంటి రైతులు వినియోగించుకోవాలని, ఒకవేళ ఆడ దూడలు పుట్టని ఎడల ఆ డబ్బులు తిరిగి రైతుకు చెల్లిస్తామని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్, కోకో, కొబ్బరి, అంతర కూరగాయలు సాగు చేసుకునే వారికి పలు రకాల




రాయితీలు ఉన్నాయని, శాశ్వత పందిర్లు వేసుకునే వారికి ప్రభుత్వం రాయితీ,సూక్ష్మ సేద్య పథకంలో , తుంపర్లు బిందు సేద్య పరికరాలకు 50 నుండి 90 శాతం వరకు రాయితీ ఉందని నీటిని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవడానికి రైతులు బిందు సేద్యం వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. రాజంపాలెం సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు టార్పా లిన్ లు, సూక్ష్మ పోషకాలను వీలైనంత త్వరగా అందచేయాలని ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు ప్రభుత్వ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి మంగతాయారు, హిమబిందు రైతులు మద్దాల కాశీ విశ్వనాథసనారి, పోతిరెడ్డి నాగరాజు నందమూరి సత్యనారాయణ పలువు రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి




**విడవలూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్** రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ చంద్రశేఖర్ కోరారు.మండలంలోని దంపూరు గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వే నష్టపోయిన రైతులను గుర్తించేందుకు ఈ గ్రామ సభలు దోహదపడతాయని తెలిపారు.అలాంటి రైతుల సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు నిర్వహించి గుర్తించటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, నాయకులు, గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు....
## మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా**

**దేవనకొండ అక్టోబర్ 29సూర్య న్యూస్** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అదేవిధంగా విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని






జూనియర్ కాలేజ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మండల కార్యదర్శి రవితేజ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యారంగంలో ఉన్న సంస్థలన్నీ పరిష్కరిస్తామని యువగళంలో నారా లోకేష్ గారు హామీ ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న విద్యారంగంలో ఉన్న సమస్యలు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ప్రధానంగా దేవనకొండ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, హాస్టల్ ను పునరుద్ధరించాలని, ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఇవ్వాలని, దేవనకొండ మండల కేంద్రంలో సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసి విద్యార్థుల చదువులకు దోహదపడాలని, సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నెలకు 3000 మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్స్ లో మౌలికస్తులు కల్పించాలని పెండింగ్ లో ఉన్న విద్య దీవెన వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఉన్నత విద్య ను దూరం చేసే జీవో నెంబర్ 77ను వెంటనే రద్దుచేసి ఫీజి చదివే విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపచేయాలని డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దుచేసి మూడేళ్ల డిగ్రీ విధానాన్ని అమలు చేయాలని ఖాళీగా ఉన్న లెక్చరర్ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో భాస్కర్ ప్రకాష్ జయ సూర్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు డస్ట్ బిన్లను వాడండి – ఎంపీడీవో గిడ్డయ్య

**పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలంటూ ఆదేశాలు**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 29 సూర్య న్యూస్** తడి పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్లను తప్పనిసరిగా వాడాలని ఎంపీడీవో గిడ్డయ్య అన్నారు. మంగళవారం ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో డస్ట్ బిన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా



ఈ ఓ పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా పంచాయతీలో ఉన్న కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్ ల సమన్వయంతో పారిశుధ్య పనులపై దృష్టి సారించాలన్నారు.తాగునీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్లతో నెలకు రెండు పర్యాయాలు శుభ్రం చేయాలని కోరారు.క్లోరినేషన్ గల నీటిని ప్రజలకు తాగునీటి సరఫరాగా చేయాలన్నారు. పైపులైన్ల లీకేజీలను అరికడుతూ కాలవుల్లో ఉన్న మురికి నీటి నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. తడి పొడి చెత్తను వేరు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తడి,పొడి చెత్తల సేకరణకు డస్ట్ బిన్లను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి కార్యదర్శులు రామ్ మోహన్,గిరిబాబు, రోజరాణి. రంగన్న గారి గడ్డ పంచాయతీ సెక్రటరీ పై తాజ్, మండల కోర్డినేటర్ గిరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు

**:జేసీ రాహుల్ మీనా**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 29 సూర్య న్యూస్** తెల్ల రేషన్ కార్డు కలిగిన ఉండి అర్హులైన లబ్ధిదారులందరికీ ఏడాదికి మూడు సిలిండర్లు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా చెప్పారు. ప్రతీ



నాలుగు నెలలకు ఒకసారి ఈ మూడు సిలిండర్లను బుక్ చేసుకున్న వారికి ఆ ఏడాదిలో ఇస్తామని వెల్లడించారు. మంగళవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వివేకనంద హాలులో జేసీ రాహుల్ మీనా విలేకరుల సమావేశం నిర్వహించి ఉచిత గ్యాస్ సిలిండర్ల విషయాలను వెల్లడించారు. ముందుగా గ్యాస్ బుక్ చేసుకునేటప్పుడు ఏజెన్సీకే ఆ నగదును చెల్లించాలని ఆ తర్వాత వారి నెంబర్ కు ఒక మెసేజ్ వస్తుందని పట్టణ ప్రాంతాల్లో ఒకరోజులోను గ్రామీణ ప్రాంతాల్లో రెండు రోజుల్లోగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తారన్నారు. మంగళవారం నుండి 31 వరకు సిలిండర్ పొందే లబ్ధిదారులు ఆ గ్యాస్ ఏజెన్సీల వద్ద బుక్ చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది నాలుగు నెలలకు ఒకసారి చొప్పున మూడు సిలిండర్లను ఇస్తామన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 88869 03611 ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు.ఈ పథకాన్ని వినియోగించుకునేవారు వారి సిలిండర్ను బ్లాక్ మార్కెట్లో అమ్మిన అవతవకలకు పాల్పడిన వారిపై చర్యలు చేపడతామని మీనా తెలిపారు.ఈ సమావేశంలో జేసీ మీనాతో పాటు డీఎస్ఓ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఈ ఇసుక రీచ్ ను తరలించండి

### తహాశీల్దారుకు అనిగండ్ల పాడు గ్రామస్థుల వినతి పత్రం

**జగ్గయ్యపేట అక్టోబర్ 29 సూర్యన్యూస్** నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన గ్రామస్తులు మండల తాసిల్దార్ కు పెనుగంచిప్రోలు ఇసుక రీచ్ 2 ను అనిగండ్లపాడు గ్రామ సరిహద్దు నుంచి తరలించవలసిందిగా మంగళవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనిగండ్లపాడు సమీపంలో పెనుగంచిప్రోలు గ్రామ రెవెన్యూ పరిధిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయటం వలన అనిగండ్లపాడు రైతులపంట పొలాలు దెబ్బ తింటాయని, ఎగువ నుండి మున్నేరుకు వచ్చు వరదలు ఇసుక డంపింగ్ యార్డ్ పెట్టి తరలించటం వలన పంట పొలాలు పూర్తిగా కొట్టుకుపోయి రైతులు నష్టపోతున్నారని అన్నారు.మైనింగ్ ,రెవెన్యూ, జియాలజిస్టులు గ్రామంలోని రైతులకు విషయము తెలియపరచకుండా ఇసుక డంపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని ,ఇసుక డంపింగ్ విధానంలో మనుషులతో



కాకుండా ప్రొక్లైన్ తో ఇసుకను లోడింగ్ చేయించడం వలన పరిసర ప్రాంతంలోని పంట పొలాలు కోతకు గురై రైతులు పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇసుక తరలించడంలో కొంతమంది టిప్పర్లు వినియోగించడం వల్ల పక్క రాష్ట్రాలకు ఇసుక తరలింపు జరుగుతుందని,మునియేరు ప్రాంతంలో సుమారు 15 వేల మంది జనాభాకు మంచినీటి సరఫరా జరుగుతున్నదని,ఇసుక డంపింగ్ వలన నీటి ఎద్దడికి గురై గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని విచారం వ్యక్తం చేశారు.ఈ ఇబ్బందులను అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకొని ఇసుకడంపింగ్ యార్డ్ ను మార్చవలసిందిగా వినతి పత్రంలో కోరినట్లుగా అధికారులు తెలిపారు.

సూర్య

బుధవారం 30 అక్టోబర్, 2024

## ఏటీవైసీపీఏ నేషనల్ జాయింట్ సెక్రెటరీగా ఇనుపనుర్తి

**జగ్గయ్యపేట అక్టోబర్29 సూర్యన్యూస్ :** ఏపీ, టీజీ యూట్యూబ్, న్యూస్ ఛానల్ అసోసియేషన్(ఏటీవైసీ ఏ) జాయింట్ సెక్రటరీగా ఐఎస్ఆర్ 9 న్యూస్ జర్నలిస్టు



ఇనుపనుర్తి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈయన జగ్గయ్యపేట వాసి. హైద్రాబాద్ లో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల యూట్యూబ్ న్యూస్ చానెల్స్ సీఈఓ ల సమావేశం లో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానెల్స్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటుచేశారు. ఈ కమిటీలోజాతీయ జాయింట్ సెక్రటరీ గా, జగ్గయ్యపేట ఏపీఎంపీఏ కార్యవర్గ సభ్యుడు, ఇనుపనుర్తి శ్రీనివాసరావు (ఐ ఎస్ ఆర్ 9 న్యూస్ సీఈఓ ) ఎంపికయారు. ఈ ఎంపిక పట్ల జగ్గయ్యపేట జర్నలిస్టులు పలువురు శ్రీనివాసరావును అభినందించారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి మాలగుండ్ల

**గోరంట్ల అక్టోబర్ 29 సూర్య న్యూస్** మండల పరిధిలో గల ఎంఎంఎస్ కళ్యాణ మండపం లో మంగళవారం గోరంట్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నూర్



మహమ్మద్ మేనల్లుడు గోరంట్ల పట్టణం 4.వ వార్డు కి చెందిన వాలంటీర్ మైనుద్దీన్ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఆశీర్వదించారు,కార్య క్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్,జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,సమర సింహా రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, మునీర్ తో పాటు గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**దొర్నిపాడు అక్టోబర్ 29సూర్య న్యూస్** ప్రజాస్వామ్యానికి ఆద్యుడు దశరథ మహారాజని, ప్రజల యొక్క ఆకాంక్ష మేరకే శ్రీరాముడిని పట్టాభిషిక్తుడిని చేయ సంకల్పించిన



ప్రజాస్వామ్య వాది దశరథ మహారాజని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో దొర్నిపాడు మండలం, భాగ్యనగరం గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు.శ్రీ మద్రామాయణం ఉన్నంత వరకే ఈ ప్రపంచం ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని అవలంబిస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో వి. రామ సుబ్బారెడ్డి ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు, ఆలయ ధర్మకర్త వీరగంధం బ్రహ్మయ్య, గోపాల కృష్ణయ్య, భాష, నరసింహ, వేణు గోపాల్ రెడ్డితో పాటు భజన మండలి సభ్యులు, భక్తి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## ఇంగలదహాల్ హైస్కూల్ ను కాంప్లెక్స్ గా కొనసాగించండి

**- మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు జి. చంద్రన్న**

**హొళగుంద అక్టోబర్ 29సూర్య న్యూస్:** హొళగుంద మండలంలోని ఇంగలదహాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాంప్లెక్స్ పాఠశాలగా కొనసాగించాలని



మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకులు జి.చంద్రన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దాదాపు 1964 సంవత్సరం నుండి ఇంగళదహాళ్ పాఠశాల ఉందని, ఎంతో మందికి మంచి భవిష్యత్ ను ఇచ్చిన ఎంతో చరిత్ర కలిగిన పాఠశాలకు ఆనాటి నుండి నేటి వరకు పాఠశాల కాంప్లెక్స్ ఇవ్వడం జరిగింది.స్కూల్ కాంప్లెక్స్ లు వచ్చినప్పటి నుండి కూడా ఇప్పటి వరకు అన్ని మౌలిక వసతులు కల్గి ఉండి, 7.69 ఎకరాల స్థలం ఉంది ఇందులో ప్రహరీ గోడ నిర్మాణానికై పిల్లర్లు కూడా వేయడం జరిగింది.క్రీడా స్థలం,బాలుర వసతి గృహం, 20 మంది బోధన సిబ్బంది,స్కూల్ కాంప్లెక్స్ కు సంబంధించి 9 స్కూల్ లతో పక్కన గ్రామాలలో మంచి పేరుతో చరిత్ర కలిగిన స్కూల్ కాంప్లెక్స్ ను తీసివేయాలనే ఆలోచన మంచిది కాదని అన్నారు.ఈ స్కూల్ కాంప్లెక్స్ ను తొలగించటానికి ఎంఈఓ గారి కుట్ర కూడా ఇందులో ఉంది అని అలాగే వైస్సార్ నాయకుల కుట్ర కూడా ఇందులో ఉంది.కావున స్కూల్ కాంప్లెక్స్ ను తీసివేస్తే ఆ స్కూల్ కు సంబంధించిన గ్రామాల ప్రజలు అందరూ ఊరుకునేదేలేదని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

## హత్యగావింపబడిన గ్రామీణ వైద్యుడు కొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు రొక్కం నాగేశ్వరర రెడ్డి

**అవుకు అక్టోబర్ 29సూర్య న్యూస్** గ్రామంలో ప్రాక్టీస్ చేస్తూ ఇటీవల హత్యగావింపబడిన మన గ్రామీణ వైద్య మిత్రుడు కొండయ్య స్వగ్రామం సుంకేసుల లో కొండయ్య భార్య



మరియు వారి తల్లి దండ్రులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రొక్కం నాగేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు బాలు, నంద్యాల పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బరాయుడు.ఈ కార్యక్రమంలో అవుకు మండలం కార్యదర్శి జయరాముడు, సింగవరం ఆంధ్రయ్య, బెలుం వీరేష్, ఆకుమల్ల రాము, చెన్నయ్య మరియు చుట్టుపక్కల గ్రామాల లోని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తరఫున ట్రాన్స్ జెండర్ లకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ట్రాన్స్ జెండర్ పెన్షన్ అందించే విధంగా చర్యలు చేపట్టండి**

**ట్రాన్స్ జెండర్ కార్డులతో పాటు ప్రతి ఒక్కరికీ ఆరోగ్య శ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవాలి**

**ట్రాన్స్ జెండర్ లకు నైపుణ్య శిక్షణలను ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 29సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం తరఫున ట్రాన్స్ జెండర్ లకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ట్రాన్స్ జెండర్ ల కు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్ జెండర్లు అందరికీ ట్రాన్స్ జెండర్ కార్డులతో పాటు అర్హులైన వారందరికీ ఆరోగ్య శ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అందించేలా చర్యలు తీసుకోవాలని చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ లలో నైపుణ్యత కలిగి ఉన్నవారికి సొంతంగా వ్యాపారం చేసేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్, వివిధ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్లలో ఆసక్తి ఉన్న వారికి టైలరింగ్, ఎలక్ట్రిసిటీ, సాఫ్ట్ స్కిల్స్ తదితర నైపుణ్య సంబంధిత అంశాల్లో శిక్షణను ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు.జిల్లాలో ఉన్నటువంటి 660 ట్రాన్స్ జెండర్ ల విద్యార్హత, వారు చేస్తున్న పని




వివరాలకు సంబంధించిన డేటా రిపోర్ట్ తయారు చేయాలని, తద్వారా జాబ్ మేళాలు నిర్వహించిన సమయంలో వారికి సమాచారం ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ట్రాన్స్ జెండర్ లు ఎంతమంది ఉన్నారనే వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే ఆసక్తి ఉన్న వారిని స్వయం సహాయక సంఘాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఎ పిడి ని ఆదేశించారు.ట్రాన్స్ జెండర్లకు హార్మోన్ల అసమతుల్యత, మానసిక సమస్యల వంటి ఆరోగ్య సమస్యలకు వైద్య సహాయం అదించేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్, డీఎంహెచ్వో గైడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లను ఎవరైనా వేధించినా, దుర్భాషలాడినా పోలీస్ స్టేషన్లకు ఏ సమయంలో వచ్చి ఫిర్యాదు చేసినా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి, డీఎంహెచ్వో డా.భాస్కర్, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబు అజాతశత్రువు ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ అక్టోబర్ 29 సూర్య న్యూస్** భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పిఎసి సభ్యులు కొణిదల నాగబాబు జన్మదిన వేడుకలు



మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ 47వ డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో పశ్చిమ శాసన సభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కొణిదల నాగబాబు విశేషమైన కృషి చేశారన్నారు. అజాతశత్రువుగా పేరు పొందిన నాగబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన మరెన్నో పుట్టినరోజులను జరుపుకోవాలని ఉన్నత శిఖరాలను, అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు రాజా నాయుడు, కృష్ణ ప్రసాద్, తమ్మిన లీల ప్రసాద్, గన్ శంకర్, కూరాకుల సురేష్, బత్తుల వెంకటేష్, ప్రదీప్ రాజ్, ఆకుల శంకర్, బాధర్ల శివ, ముద్రబోయిన దేవకి తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి ఆవుల వేలంలో.... 8.77 లక్షల ఆదాయం

**మహానంది అక్టోబర్ 29 సూర్య న్యూస్:** మహానంది మండలం ఎం సి ఫారం లోని శ్రీ వెంకటేశ్వర పశు పరిశోధన స్థానం నందు ఒంగోలు జాతి ఆవుల వేలంలో 8.77 లక్షల




ఆదాయం వచ్చిందని డాక్టర్ ముక్తారావు తెలిపారు. మంగళవారం ఒంగోలు జాతి ఆవులు వేలంలో ఒక ఆవు 52,000 విలువ పలికిందని ఆయన తెలిపారు. ఈ వేళలో 52 ఒంగోలు జాతి పశువులు, 13 ఆవులు, 18 పెయ్ దూడలు , 21 కోడెదూడలు బహిరంగ వేలం ద్వారా అమ్మబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేష బాబు, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ శివ జ్యోతి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం

**యాడికి అక్టోబర్ 29 సూర్య న్యూస్** ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం గురించి ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోభాగంగా బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ విజన్ స్కూల్ విశ్వం కూన వెంకటస్వామి, జంబులపాటి రాజు,



దొరపల్లె చలపతి (బావ) వంకం నాగరాజు, సానే మోహన్, వీరేష్, యల్లపు లక్ష్మీనారాయణ, సింహం వీరాంజనేయులు, దాసరి తిరుమలేష్, పల్లా ఆంజనేయులు సింహం భాస్కర్, పవన్, ఉపేంద్ర, సానే రమేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దీపావళి సామాగ్రి పేలుడులో గాయపడిన బాధితులను కాకినాడ ఆసుపత్రిలో పరామర్శించిన రాష్ట్ర మంత్రి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 29 సూర్య న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో సోమవారం జరిగిన దీపావళి సామాగ్రి పేలుడు



ఘటనలో ఓ వ్యక్తి మృతి చెంది మరో ఇద్దరు గాయపడటం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంగళవారం ఉదయం పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. వైద్యులు మెరుగైన సహాయం అందిస్తున్నారని త్వరగా కోలుకుంటారని మంత్రి సుభాష్ ధైర్యం చెప్పారు. అనంతరం బాధితులకు అందుతున్న వైద్య సేవలు పై ఆసుపత్రి వైద్యులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కొల్లు వెంకట కృష్ణ భార్య జయశ్రీ ను మరో బోటు ప్రమాదంలో విద్యుత్ షాక్ తో గాయపడిన మల్లాడి శ్రీను ను మంత్రి సుభాష్ పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రి తక్షణం స్పందించి బాధిత కుటుంబ సభ్యులతో గత రాత్రి టెలిఫోన్ ద్వారామాట్లాడి ధైర్యం చెప్పారు. ఆపదలో కష్టకాలంలో ఉన్న తమకు ఓదార్పు, ధైర్యం చెప్పిన మంత్రి సుభాష్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో ప్రజలు మందుగుండు సామాగ్రితో అప్రమత్తంగా ఉండాలని వుండాలని కోరారు. సంతోషంగా జరుపుకొనే దీపావళి పండుగ ఒక కుటుంబంలో విషాదం నెలకొల్పడం చాలా బాధాకరం అన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి సుభాష్ వెంట ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఇన్చార్జ్ సూపరింటెండెంట్ శ్రీనివాసన్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ అనిత, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ శివకుమార్, హెల్త్ ఇన్స్పెక్టర్ సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యూబా ప్రజలపై అమెరికా విధించిన దుర్మార్గ ఆంక్షలు ఎత్తివేయాలని ఆందోళన

**ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని అమెరికా గౌరవించాలని డిమాండ్**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 29 సూర్య న్యూస్** అంబెద్కర్ సెంటర్ క్యూబా ప్రజలపై అమెరికా ఆంక్షలు విధించి 66 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఐక్యరాజ్యసమితి తీర్మానం మేరకు అన్ని రకాల ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్రపాలెం లాకులు, అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ 1958లో అమెరికా మద్దతుదారు బటిష్టా నియంతృత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫెడరల్ క్యాస్ట్రో, చేగువేరా ఆధ్వర్యంలో క్యూబా ప్రజలు ప్రజాస్వామిక విప్లవాన్ని జయప్రదం చేయడాన్ని అమెరికా పాలకవర్గాలు సహించలేక క్యూబా దేశాన్ని ఒంటరిపాటు చేయాలని అనేక ఆర్థిక ఆంక్షలు విధించిందని తెలిపారు. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యంపై నీతులు చెప్పే అమెరికా క్యూబా ప్రజలు తమ దేశంలో ఏ ప్రభుత్వం ఉండాలో ఏ విధానాలు ఉండాలో నిర్ణయించుకునే హక్కుని కాదనడానికి అమెరికా పాలకులెవరని ప్రశ్నించారు. అమెరికా విధించిన దుర్మార్గ ఆంక్షలను వల్ల ప్రజలకు అవసరమయ్యే




అత్యవసర మందులను పిల్లలకు కావాల్సిన ఆహారాన్ని సైతం ఇతర దేశాలనుండి దిగుమతులు చేసుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎబోలా, కరోనా మహమ్మరుల నుండి ప్రపంచాన్ని కాపాడటానికి క్యూబా వైద్య బృందాలు చేసిన కృషిని గుర్తుచేశారు. అలీన దేశాలను ఒక్కతాటిపైకి తేవడానికి భారత దేశం క్యూబాతో కలిసి నిర్వహించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. క్యూబా ఆంక్షలపై ఈనెల 28, 29 తేదీలలో మరొకసారి ఐక్యరాజ్యసమితిలో చర్చకు వస్తుందని భారత ప్రజలు క్యూబా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగర కన్వీనర్ మాలకా రమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, కెవిపిఎస్ నాయకులు సింహాచలం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి, చెక్కల వేణి, కాకినాడ రూరల్ సిఐటియు కన్వీనర్ టి.రాజా, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మెడిశెట్టి వెంకటరమణ, శ్రీనివాస్, రాణి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### బెస్ట్ యూనివర్సిటీని సందర్శించిన

# జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**గోరంట్ల అక్టోబర్ 28 సూర్య న్యూస్** మండలం లోని కమ్మల వాండ్ల పల్లి వద్ద గల భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీ (బెస్ట్)ని



సందర్శించారు, మరియు విద్యార్థుల తో సంభాషించారు, విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు, కలెక్టర్ టిఎస్ చేతన్ తన ప్రసంగంలో స్వర్ణాంధ్ర విజన్ 2024 గురించి విద్యార్థులకు వివరించి, రాష్ట్ర ప్రగతికి దోహదపడేలా తమ ఆసక్తి ఉన్న రంగాలలో పరిశోధనలు చేసేలా ప్రోత్సహిస్తున్నారన్నారు, రాయలసీమ ప్రాంతంలో విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి, జిల్లాకు ఒక ముఖ్యమైన ఆస్తిగా గుర్తించినందుకు చైర్మన్ మరియు వ్యవస్థాపకుడు భరత్ లాల్ మీనా మరియు ఛాన్సలర్ మరియువ్యవస్థాపకురాలు డాక్టర్ రూపా వాసుదేవన్ యొక్క దార్శనికతను ఆయన ప్రశంసించారు. క్యాంపస్‌లోని మౌలిక సదుపాయాలపై కలెక్టర్ టీఎస్ చేతన్ సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లాకు చెందిన ప్రధాన ఆస్తుల్లో ఒకటిగా యూనివర్సిటీ గుర్తింపు పొందిందన్నారు, కలెక్టర్ టీఎస్ చేతన్‌తో మాట్లాడే అవకాశం కల్పించిన బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ యాజమాన్యానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రిజిస్ట్రార్ జయప్రకాష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసభలతో భూ సమస్యలు పరిష్కారం



**కర్నూలు బ్యూరో అక్టోబర్ 29 సూర్య న్యూస్:** రీ సర్వే పూర్తైన గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ గోవింద్ సింగ్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలూరు మండలం కురువల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడుతూ రీ సర్వే వల్ల ఏర్కడిన ఇబ్బందులు,సాంకేతిక సమస్యలు ఉంటే ఈ గ్రామ సభల్లో పరిష్కరించుకోవాలని తహశీల్దార్ గోవింద్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ అరుణ జ్యోతి,వి ఆర్ ఓ రవి,రైతులు పాల్గొన్నారు.

## మహానందిలో వైభవంగా నందీశ్వర అభిషేకం



**మహానంది అక్టోబర్ 29 సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మంగళవారం ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నందీశ్వర స్వామికి వారికి నందీశ్వర అభిషేకం ఆశ్వీజ బహుళ త్రయోదశి మహాప్రదోషకాల సందర్భంగా గర్భాలయం ముందు వెలిసిన నందీశ్వర స్వామికి వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతిరంభట్ వేదమంత్రాలు మధ్య ఆలయ అధికారుల, దాతల చేత గణపతి పూజ పుణ్యాహవాచకము వివిధ ద్రవ్యాల పంచామృతాల అభిషేకము వేదమంత్రాల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### నవంబర్ 2వ తేదీన మండల

# సర్వసభ్య సమావేశం

**హొళగుంద అక్టోబర్ 29 సూర్య న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నవంబర్ 2వతేదీన మండల సర్వసభ సమావేశం నిర్వహించనున్నట్లు మండల ఎంపీడీవో విజయలలిత తెలిపారు. ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరుకావాలని అన్నారు.అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు కావున అధికారులు ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని సూచించారు.

## ఎస్ ఆర్ ఐ టి కళాశాలలో గెస్ట్ లెక్చర్

**ప్రొద్దుటూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో




మంగళవారం హైదరాబాద్ బెల్ రిటైర్డ్ డిజిఎం ఉమామహేశ్వర రెడ్డి విద్యార్థులకు ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో థింకింగ్, కొలాబ్రేషన్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఉమామహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్ ఐడియాల గురించి మరియు వర్క్ ఎక్స్ పీరియన్స్ తదితరాల గురించి తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ఒక సక్సెస్ ఫుల్ ఇన్నోవేటర్ గా ఎదగాలంటే మంచి టీం వర్క్, వర్క్ కల్చర్ విద్యార్థి దశలోనే అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడిలు, తదితరులు పాల్గొన్నారు.

## సోమలాపురం రైల్వే స్టేషన్ సమీపంలో భారీ ఎత్తున మట్టి తవ్వకాలు

**బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**






**రాయదుర్గం అక్టోబర్ 29 సూర్య న్యూస్** డి హీరేహళ్ మండలంలోని సోమలాపురం రైల్వే స్టేషన్ సమీపంలో ఆగని మైనింగ్ మాఫియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఆగని మైనింగ్ మాఫియా రైతులు, గ్రామస్తులు ఈ మైనింగ్ మాఫియా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. ప్రకృతి సంపద దోచేస్తున్నారు. కొంతమంది రైతులకైతే. వారి భూమిలోకి వెళ్లడానికి దారి కూడా వదలకుండా అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్నారు.అని అన్నారు అధికారులు నిమ్మకు నీరు ఎక్కినట్టు వ్యవహరిస్తున్నారు.మొన్నటి రోజున జాతీయ రహదారి పక్కన వందలాది టిప్పర్లతో భారీ యంత్రాలతో జరుగుతున్న మైనింగ్ పెద్ద ఎత్తున, పత్రికలు అయితే ఏమీ ఎలక్ట్రానిక్ మీడియా అయితే ఏమి, పెద్ద ఎత్తున ప్రచురించిన, అధికార పార్టీ నాయకులకు, కించంతు కూడా భయం లేకుండా యధావిధిగా అక్రమ మైనింగ్ ను కొనసాగిస్తూనే ఉన్నారు అని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రివర్యులు, వెంటనే స్పందించాలని. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు డిమాండ్ చేశారు లేనిపక్షంలో అక్రమ మైనింగ్ పైన, ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న న్యాయవాదులు

### ఆత్మహత్య చేసుకున్న జూనియర్ న్యాయవాది రుక్సానా కుటుంబానికి ఆర్థిక సహాయం

**పెనుకొండ అక్టోబర్ 29 సుర్య న్యూస్** సత్యసాయి జిల్లా పెనుకొండ బార్ హాల్ నందు వైయస్సార్సీపి రాష్ట్ర రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు ఆధ్వర్యంలో ఇటీవల అనంతపురం నందు ఈనెల 24వ తేదీన జూనియర్ న్యాయవాది రుక్సానా బలవన్మరణము చెందిన విషయము అందరికీ తెలిసిన విషయమే ఆమె అనంతపురం కోర్టు నందు న్యాయవాది గా ప్రాక్టీస్ చేసేవారు. ఇంట్లో ఉరివేసుకొనిఆత్మ హత్య చేసుకున్నారు ఆమె కుటుంబం సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెందిన లాలూశాబ్ దిల్షాద్ల కు పెద్దమ్మాయి రుక్సానా లా పూర్తి చేసి ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె నిరుపేద కుటుంబం నుంచి వచ్చి న్యాయవాదిగా వున్న ఆమెకు లాయర్ ప్రాక్టీస్ నందు ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందుల వలన ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చు అని అను మానాలు వ్యక్తం అవుతున్న సందర్భంగా ఆమె కుటుంబానికి వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ సభ్యులు సహాయం చేయవలసిన బాధ్యతతో ఆమె తల్లిదండ్రులకు కోర్టు



ప్రాంగణము నందు %=o%. 15,000-00 ఆర్థిక సహాయాన్ని అందించారు రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు ప్రాక్టీసు మొదలు పెట్టిన వెంటనే ఆదాయం వుండదు, వారు వృత్తిలో స్థిర పడే వరకు గత ప్రభుత్వం లా నేస్తం పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని 5 వేల ఇచ్చేవారు 3 సం. ఇచ్చేవారని, ఒక సం. ఆమె లా నేస్తం తీసుకుంది, ప్రభుత్వం మారడం వల్ల ప్రస్థుతం నిలిచి పోయింది ,దాన్ని ఇప్పుడు కొనసాగించడమే కాక 10వేల రూపాయలు 5 సం. కాలం పాటు జూనియర్ న్యాయవాదుల కు ఆర్థిక భరోసాను కల్పిస్తూ ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు,గత ప్రభుత్వంలో జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వ అందించే లా నేస్తం ద్వారా ఆర్థిక సహాయం ఇప్పుటీ ప్రభుత్వం ఆపడం ద్వారా జూనియర్ న్యాయవాదులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వము వెంటనే లా నేస్తం పునరుద్ధ రించాలని అని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శివశర్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, చల్లా చంద్రశేఖర్, బాలాజీ, హరీష్, నాగిరెడ్డి, జావేద్, విక్రాంత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

### ఏ.పీ.ఎం.ఐ.పి ద్వారా ఎమ్.ఐ.కంపెనీ డీ.సీ.ఓ.లకు,

# డీలర్లకు శిక్షణ కార్యక్రమం

**శ్రీ సత్యసాయి బ్యూరో అక్టోబర్ 29 సుర్య న్యూస్** డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ కార్యాలయం నందు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఏ.పీ.ఎం.ఐ.పీ లో పనిచేస్తున్న వివిధ ఎమ్.ఐ కంపెనీల



డీ.సీ.ఓ.లకు కంపెనీ డీలర్లకు ఈరోజు డ్రిప్ ఇరిగేషన్ ఇరిగేషన్ పైన శిక్షణ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా పీ.డీ బి సుదర్శన్, ఆధ్వర్యంలో మరియు డిస్టిక్ ఆర్టికల్చర్ ఆఫీసర్ జి చంద్రశేఖర్, నెటాఫిమ్ ఎమ్.ఐ కంపెనీ ఆగ్రానమిస్ట్ రమణారెడ్డి,అధ్యక్షతన టెక్నికల్గా శిక్షణ ఇవ్వడం జరిగినది,ఇందులో భాగంగా అప్లికేషన్ ప్రాసెసింగ్, సర్వే బి.వో క్యు ప్రిపేర్ చేయడం రైతుకు అనుగుణంగా డిజైన్ వేయడం సకాలంలో ట్రెంచ్ మార్కింగ్ ఇవ్వడం ట్రెంచ్ కటింగ్ అయిన వెంటనే మెటీరియల్ సప్లై చేయడం డ్రిప్పు ఇన్స్టాలేషన్ చేయించడం వెంటనే సీ.సీ కొట్టడం పీ.డి అప్రూవల్ అయిన తరువాత కంపెనీ వారిగా టాగింగ్ అయిన తర్వాత ఫైనల్ ఇన్స్పెక్షన్ చేయడం తదితర కార్యక్రమాలు సకాలంలో ఏ విధంగా చేయాలనే విషయంలో పీ.డి. అలాగే డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్, నెటాఫీం డ్రిప్ కంపెనీ ఆగ్రానమిస్ట్ ,రమణారెడ్డి డ్రిప్ ఇరిగేషన్ లో దశలవారీగా చేయవలసిన పనుల గురించి టెక్నికల్ గావివరించడం జరిగినద,బి.సుదర్శన్.పీ.డి.ఏపీఎంఐపి.ఒక ప్రకటనలో తెలియజేశారు.

### పోలీసులకు పదోన్నతులతోనే

# గుర్తింపు, ఉత్సాహం

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్**

**11 మంది ఎఎస్సైల కు ఎస్సైలుగా పదోన్నతులు**

**కర్నూలు అక్టోబర్ 29సూర్య న్యూస్** రాయలసీమ రేంజ్ లోని అనంతపురం జిల్లాకు చెందిన 4 గురికి ,సత్యసాయి జిల్లా కు చెందిన 7 మంది ఎఎస్సైలకు ఎస్సైలుగా



పదోన్నతులు రావడం జరిగింది.ఈ సంధర్భంగా మంగళవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్సైలు కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిశారు.పదోన్నతులు రావడం అభినందనీయమని మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలని ,విధులలో మంచి ప్రతిభ కనబరచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్సైలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ సూచించారు.వీరందరూ 1990 బ్యాచ్ కు చెందిన వారు.ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు ఉన్నారు.

### ఇంటర్ యూనివర్సిటి సౌత్ జోన్ క్రీడలకు

# ఎంపికైన కే.టీ.ఎస్ విద్యార్థి

**రాయదుర్గం అక్టోబర్ 29సూర్య న్యూస్** మండల పరిధిలో ని ఊడేగోళం గ్రామంలో ఉన్న కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వై. గణేష్ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తరఫున ఇంటర్ యూనివర్శిటీ సౌత్ జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్



డా. ఆర్. రఘురామమూర్తి ప్రకటనలో తెలిపారు. వై గణేష్ క్రైస్ట్ యూనివర్సిటి బెంగళూరు నందు 1-11-2024 నుండి 5-11-2024 తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొంటాడని ఈ విధంగా కళాశాల నుంచి ఈ క్రీడాకారుడు ఎంపిక కావడం చాలా సంతోషం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యాయామ అధ్యాపకులు ప్రశాంత్ ఇతర అధ్యాపకులు గణేష్ కు అభినందనలు తెలియజేశారు.

### దగ్గుబాటి పురందేశ్వరి కి ద్వారా బంధాలను

## చంద్రయ్య జీవిత చరిత్ర పాఠ్యాంశంగా పెట్టాలి

**నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు వినతి పత్రం అందజేత**

**దేవరపల్లి అక్టోబర్ 29 సూర్య న్యూస్** గోదావరి జిల్లాలకు చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ద్వారబంధాల చంద్రయ్య చిత్రపటాల రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయాలి ఆయన జీవిత చరిత్ర పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి ని కోరిన గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు వినతిపత్రం అందజేత




చెరశారు నెట్వర్క్ ప్రతినిధి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గోదావరి జిల్లాల తొలి స్వాతంత్ర సమరయోధుడు అయిన ద్వారబంధాల చంద్రయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టి ఆయన శిల విగ్రహాలను రాష్ట్రంలో అన్నిచోట్ల ఏర్పాటు చేయాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని కోరారు రాజమహేంద్రవరంలో మంగళవారం సాయంత్రం ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి వినత పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డి సువర్ణ రాజు ద్వారబంధాల చంద్రయ్య విశిష్టతను ఆయన ఆశయాలను పురందేశ్వరికి వివరించారు 1879 సంవత్సరంలో గోదావరి జిల్లాల నుండి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న తొలి ఉద్యమకారుడు అని అన్నారు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టి ఆయన విగ్రహాలను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు సువర్ణ రాజు విజ్ఞప్తిని ఎంపీ పురందేశ్వరి సావధానంగా విని దీనికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా సువర్ణ రాజు ఎంపీ దగ్గుబాటి పురుందేసరికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ద్వారబంధాల చంద్రయ్య జాతీయ యువజన సంఘం ఉపాధ్యక్షుడు అనిశెట్టి మధు, దేవరపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కాట్నం గణేష్, దేవరపల్లి జనసేన పార్టీ అధ్యక్షుడు చప్పటి, శివ నాగ ప్రసాద్, జనసేన నేతలు పోలుమాటి నాని మాలే సతీష్, బల్లి గణేష్, జనసేన నేతలు అన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం దగ్గర విద్యార్థుల ధర్నా

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలి:ఎస్ఎఫ్ఐ

**రాయదుర్గం అక్టోబర్ 29సూర్య న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలంటూ ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి బంగి శివ ఆధ్వర్యంలో భారీ ఎత్తున విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి తాసిల్దార్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు గంటపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పున. ప్రారంభించడంలో ప్రభుత్వం విద్యార్థి సంక్షేమ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందంటూ మండిపడ్డారు.తాసిల్దార్ కార్యాలయం ముందు గంటసేపుకి తాసిల్దార్ స్పందించకపోవడంతో తాసిల్దార్ కు వ్యతిరేకంగా విద్యార్థులు వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులకు తాసిల్దార్ నాగరాజు విద్యార్థులను తరగతులు నుండి భారీ ఎత్తున కార్యాలయం తీసుకోరాటం చట్టరీత్ నేరమని తాసిల్దార్ విద్యార్థి నాయకులతో వాగ్వాదానికి దిగారు.గత కొన్ని అడుగు విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం లేక గ్రామీణ విద్యార్థులు తీవ్రస్థాయిలో ఇబ్బందులు. ఎదుర్కొంటున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బంగి శివ వివరించారు. ఎన్నికలకు ముందు ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన



హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.తక్షణమే ప్రభుత్వ స్పందించి మధ్యాహ్నం భోజనం అమలు చేయకపోతే భారీ ఎత్తున వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఓతురు పరమేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది అన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాటి గురించి మాట్లాడడం లేదు అన్నారు. 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్న ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుంది కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు అన్నారు డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులను ఒత్తిడికి గురి అవుతున్నారు ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వలి గౌతమ్, అరవింద్, జీవన్, గణేష్ ఇతదితరులు పాల్గొన్నారు.

సూర్య



## మత్తు పదార్థాలపై పూర్తిస్థాయి అప్రమత్తత అవసరం

### రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో తరచూ తనిఖీలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబరు 29 సూర్య న్యూస్** మత్తు పదార్థాల నివారణపై పూర్తిస్థాయిలో అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను






ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మత్తుపదార్థాల నియంత్రణకు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విధంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి, అవగాహన కల్పించాలని డిఈఓను కలెక్టర్ అదేశించారు. అదే విధంగా ఈ వీడియోలను సినిమా థియేటర్లలో ప్రదర్శించి ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మండలాల్లో ఏ విధమైన గంజాయి పంట పెంపకాన్ని పరిశీలిస్తూ ఉండాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ని ఆదేశించారు. అదే విధంగా ఎక్సైజ్ సిబ్బంది కూడా తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. మన జిల్లాలో గంజాయి తక్కువ శాతం ఉందని ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉండకూడదని, ఈ కేసులపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే వాటిని నిర్మూలన చేయడం చాలా కష్టతరం అవుతుందని కలెక్టర్ సూచించారు..ఆర్టీసీ సిబ్బంది బస్సులను అక్కడక్కడ ఆపి మత్తు పదార్థాల తనిఖీలను నిర్వహించాలన్నారు..ఇందుకోసం కొంత మంది పోలీసు సిబ్బందిని బస్సుల తనిఖీ కోస. డెప్యూట్ చెయ్యాలని కలెక్టర్ ఎస్పీని ఆదేశించారు. అదే విధంగా పాఠశాల, కళాశాలల్లో మత్తు పదార్థాలకు సంబంధించి ఏ విధమైన సమాచారం వచ్చినా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి సూచించారు.. అదే విధంగా ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలో తప్పనిసరిగా తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. తదుపరి సమావేశానికి ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు కూడా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ జిల్లాలో 2019వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 96 కేసులు నమోదు అయ్యాయని, 65 కేసులు పెండింగ్ ట్రయల్ లో ఉన్నాయని, 10 కేసులు ఛార్జి షీట్ పెండింగ్ లో ఉన్నాయని, 18 కేసులు ఇంకా విచారణలో ఉన్నాయని వీటిలో 12 కేసులకు సంబంధించి విచారణలో ఉన్నాయని, 2024వ సంవత్సరంలో 7 కేసులు నమోదు అయ్యాయని జిల్లా కలెక్టర్ కు ఎస్పీ వివరించారు. సైబర్ క్రైమ్ తరహాలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.హాలహర్వి పిఎస్ పరిధిలో పత్తిపంటలో వేసి పంటను 83 గంజాయి మొక్కలను గుర్తించి వాటిని వెంటనే సీజ్ చేసి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కువ శాతం వీటిని మిర్చి, పత్తి పంటలో వేసే అవకాశం ఉందని, అందు వల్ల మండల స్థాయి వ్యవసాయ సిబ్బంది క్రాప్ సర్వే, ఈ-క్రాప్ బుకింగ్ చేసే సమయంలో పరిశీలించాలని, మొక్కలను గుర్తిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. 9,10వ తరగతి విద్యార్థులకు, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు కూడా ఎన్డిపిఎస్ యాక్ట్ (%చీణూూ ూాష్%) చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది కూడా వారి చుట్టుప్రక్కల ఏ విధమైన సమాచారం ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకుని రావాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంతంలో ఎవరైనా చికిత్స తీసుకుంటున్న వారు ఉంటే, వెంటనే పోలీసుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. మన జిల్లాలో ఎక్కువ శాతం శైవ క్షేత్రాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దర్శించుకోవడానికి ఉత్తర భారతదేశం నుండి సాధువులు వస్తుంటారని వారి నుండి గంజాయి మొక్కల విత్తనాలు తీసుకొని మొక్కల పెంపకం చేపట్టడం జరిగిందని, అందుకు సంబంధించి నలుగురిని కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు. చిన్న మొత్తంలో గంజాయి దొరికినా తప్పనిసరిగా అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో మత్తు పదార్థాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సెబ్ డిఎస్పీ రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, డిటిసి శాంతకుమారి, కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, సాంఘిక సంక్షేమ శాఖ జేడి రంగలక్ష్మి దేవి, ఔషద నియంత్రణ ఎడి రమాదేవి, ఆర్టీసీ, జిజిహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిండికేట్ల దీపావళి దుకాణాలు..!

### ప్రమాద నివారణ ఏర్పాట్లు గాలికి..అధిక ధరలతో సామాన్యుల జేబు గుల్ల..?

**తూర్పుగోదావరి/కోరుకొండ అక్టోబర్ 29 సూర్య న్యూస్:-** మండలంలో దీపావళి దుకాణాలు సిండికేట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సుమారు మండల వ్యాప్తంగా 16







దుకాణాలు వరకు తాత్కాలిక అనుమతులతో నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. కోరుకొండ శివారు జంబుపట్నం గ్రామ రెవెన్యూ పరిధిలో నేషనల్ హైవే కి చేరువలో లేఔట్ లో సుమారు ఏడు దీపావళి దుకాణాలు వెలిశాయి. ఈ దుకాణాల సముదాయాలు వద్ద అరకొరగా ప్రమాద నివారణ చర్యలు తీసుకున్నప్పటికీ సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడం విశేషం. అదేవిధంగా మిగిలిన దుకాణాలు వద్ద కూడా ఆరకొరగా ఏర్పాట్లు ఉన్నట్లు తెలుస్తుంది.సిండికేట్లుగా ఏర్పడి దీపావళి సామాగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వినియోగదారుల ఆరోపణ. ప్రభుత్వ అనుమతుల కోసం సిండికేట్ గా ఏర్పడి, కోరుకొండకు చెందిన ఒక వ్యక్తి ఆధ్వర్యంలో ఒక్కొక్క షాపు నుండి సుమారు 40 వేల రూపాయల వరకు వివిధ శాఖల అధికారుల వసూలు చేసినట్లుగా తెలుస్తున్నది. దీపావళి పేరుతో సదరు వ్యక్తి సుమారుగా ఏడు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. సిండికేట్లు లేని సమయంలో చిరు వ్యాపారులు తమ దుకాణాల వద్ద స్వల్పంగా తక్కువ ధరలకు వినియోగదారులకు దీపావళి సామాగ్రిని విక్రయం చేసేవారు సిండికేట్లతో చిన్న వ్యాపారుల పొట్ట కొట్టి తమ ఖర్చు పెట్టిన దానికి ఎన్నో రెట్లను వినియోగదారుల్లో నుండి వసూలు చేస్తూ దీపావళి సామాగ్రి అంటేనే భయపడే పరిస్థితిని తీసుకురావడం దారుణం అని పలువురు అంటున్నారు. కేవలం మూడు రోజుల్లో తాము పెట్టుబడి పెట్టిన దానికి అనేక రెట్లు లాభాన్ని పొందడానికి దీపావళి దుకాణాలు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నట్లు వినియోగదారుల ఆరోపణ.

# మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా చూడండి

### ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోండి: కౌన్సిల్ సభలో శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్** ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని కౌన్సిల్




సభలో ఎమ్మెల్యే నంద్యాల పరదరాజుల రెడ్డి ఆదేశించారు. మున్సి చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ చింతకుంట సరితా మాట్లాడుతూ తన వార్డులో కాలువను ఆక్రమించి భవణాలు నిర్మస్తున్నా శివజ్యోతి తన వార్డులు కాలువ పక్కనున్న స్థలాలు ఇతరులు ఆక్రమించకుండా ప్రయత్నం చేస్తున్నారని సభలో సూచించారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ : ఆక్రమించిన ఎడల తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్



భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ వీధి దీపాలు వెలగడం లేదని, సమస్యను పరిష్కరించా కౌన్సిలర్ బంబాపురం వెంకటలక్ష్మి మాట్లాడుతూ సుదూరు కాలువలో పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని కోరారు. వైస్ చైర్మెన్ సీఎస్ ఖాజా మాట్లాడుతూ తన వార్డుల హెచ్మేన్ లేకపోవడంతో పార్క్ మందుబాబులు వినియోగించుకోవడం వల్ల ఆ ప్రాంతంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వార్డెన్ ఏర్పాటు చేయాలని ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ తన వార్డులో అక్రమ



భవణ నిర్మాణాలపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. వైర్మెర్మెన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లో గెజిట్ ప్రజ టిక్కెట్ రూ.100తో అన్నారని నిర్వాహకులు ప్రజల నుండి దోపిడి చేసిన సొమ్మును మున్సిపల్ ఖజానాకు జను చేసేలా చర్యలు తీసుకోవాలని సభలో సూచించారు. అను అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్




**రాయదుర్గం అక్టోబర్ 29సూర్య న్యూస్** డీహీరేహాల్ మండలం సోమలాపురం శివారులో అక్రమంగా మట్టి రెండు టిప్పర్లు, ఒక హిటాచిని పట్టుకుని సీజ్ చేసినట్లు విజిలెన్స్ అధికారి రాజశేఖర్ తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి రెండు టిప్పర్లు, ఒక హిటాచిని పట్టుకున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన టిప్పర్లను, హిటాచిని రెవెన్యూ, పోలీస్ కస్టడీకి తరలించినట్లు చెప్పారు.

### వాలంటీర్ మైనుద్దీన్ వివాహానికి హాజరైన


## మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ



**పెనుకొండ/గోరంట్ల అక్టోబర్ 29 సూర్య న్యూస్** పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల ఎంఎంఎస్ కళ్యాణ మండపం లో గోరంట్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్ మేనల్లుడు గోరంట్ల పట్టణం 4.వ వార్డు కి చెందిన వాలంటీర్ మైనుద్దీన్ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ,అయన తో పాటు గోరంట్ల మండల వైయస్సార్ పార్టీ నాయకులు, మాజీ మండల కన్వీనర్ పాలసముద్రం ఫక్రుద్దీన్, కలిగేరి శంకర్ రెడ్డి, గోరంట్ల సర్పంచ్ సరోజ భాయి భర్త నాగేనాయక్, సమరసింహారెడ్డి,మైనార్టీ నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### పాత శివాలయం శ్రీ నందీశ్వర స్వామి వారికి ప్రదోష కాల అభిషేకాలు

**విజయవాడ అక్టోబర్ 29సూర్య న్యూస్** పశ్చిమ నియోజకవర్గం లో ద్వాపర యుగంలో శ్రీ ధర్మరాజు వారిచే ప్రతిష్టింపబడిన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం,



పాత శివాలయం నందు శ్రీ క్రోధి నామ సంవత్సర ఆశ్వీయుజ బహుళ త్రయోదశి నాడు మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు శ్రీ నందీశ్వర స్వామి వారికి ప్రదోష కాల సమయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమం విశేష పుష్పాలంకరణ, పంచహారతులు, ఉభయదాతలకు మంత్ర పుష్పము, ఆశీర్వచనం కార్యక్రమాలను దేవస్థాన ఈవో నటరాజన్ షణ్ముగం, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ బొమ్ము మధు సమక్షమున ఆలయ ముఖ్య అర్చకులు రాచకొండ సుమంత్ శర్మ అర్చక శ్రీ నాగరాజుశర్మ , అభిషేకపండిత్ కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ సహాయక నాదెళ్ళ లక్ష్మి రాఘవేంద్ర శర్మ మరియు ఆలయ సిబ్బంది అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

### తిరుమల తిరుపతి ద్వారా మంజూరు అయిన 17. 73 లక్షల రూపాయలను

## శాసనసభ్యులు బత్తుల చేతుల మీదుగా శ్రీవాణి ట్రస్ట్ చెక్కులు అందజేత

**తూర్పుగోదావరి /కోరుకొండ అక్టోబర్ 29 సూర్య న్యూస్:** నూతనంగా నిర్మించే పలు ఆలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు అయిన 17. 73 లక్షల రూపాయలను సంబంధిత ఆలయాలకు చెందిన కమిటీ సభ్యులకు ఆయా గ్రామాల కూటమి నాయకులు, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఈవో సమక్షంలో అందజేసిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల




బలరామకృష్ణ. సీతానగరం మండలం - సీతానగరం గ్రామం -సీతారామాంజనేయ వారి ఆలయానికి రూ.260000/- లు, సీతానగరం మండలం - నల్లగొండ గ్రామం - శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రూ.233000/- లు, సీతానగరం మండలం - రఘుదేవపురం గ్రామం - శ్రీ కామేశ్వరి అమ్మ వారి ఆలయానికి రూ. 280000/- లు, కోరుకొండ మండలం - కణుపూరు గ్రామం - శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి ఆలయానికి రూ. 500000/- లు, రాజానగరం మండలం - రాజానగరం గ్రామం - శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయానికి రూ. 500000/- లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రోగులు గర్భిణీలకు

## రొట్టెలు,పాలు, పండ్లు పంపిణీ

**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 29సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా




గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు, గర్భిణీలకు పండ్లు, పాలు, రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళ వారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


### బియ్యం రేషన్ కార్డుదారులకు...

# మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం

**జిల్లా జాయింట్ కలెక్టర్ డా .బి.నవ్య**

**కర్నూలు అక్టోబర్ 29 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ లో భాగంగా దీపం-2 పథకం ద్వారా బియ్యం కార్డు కలిగి ఉన్న వారికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించినందున జిల్లాలోని గ్యాస్ డీలర్లలు ప్రభుత్వానికి సహకరించవలసిందిగా ఆదేశించారు. మంగళవారం సాయంకాలం జిల్లా జాయింట్ కలెక్టర్ డా బి. నవ్య జిల్లాలోని గ్యాస్ సిలిండర్ల డీలర్ల తో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని బియ్యం రేషన్ కార్డుదారులకు సంవత్సరంలో మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రభుత్వం తరఫున పంపిణీ చేయవలసి ఉంటుంది అని తెలిపారు.బియ్యం కార్డు కలిగి ఉన్న కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉచితంగా అందజేయబడుతుంది అని అందుకుగాను వారు ఆరు విధాలుగా పరీక్షింపబడి అర్హులుగా నిర్ణయింపబడుతారు తెలిపారు.ఆధార్ కార్డు , బియ్యం కార్డు కు అనుసంధానించబడిన ఫోన్ నెంబరు ద్వారా గ్యాస్ సిలిండర్ కొరకు ఐవీఆర్ఎస్ ద్వారా కానీ ఎస్ఎంఎస్ ద్వారా కానీ గ్యాస్ కంపెనీ ఆప్ ద్వారా కానీ గ్యాస్ సిలిండర్





ను బుక్ చేసుకొనవచ్చును.గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న వారు ముందుగా పైకం చెల్లించవలెను.సిలిండర్ ఇంటికి చేరిన తర్వాత 24 గంటల నుండి 48 గంటల లోపల వారు గ్యాస్ కు చెల్లించిన మొత్తము ఆధార కార్డు తో అనుసంధానింపబడిన బ్యాంకు అకౌంట్ కు జమ చేయబడుతుంది అని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మొదటి సిలిండర్ తీసుకొనడానికి మార్చి 31 వరకు అవకాశం ఉన్నదని , అంత లోపల మొదటి సిలిండర్ను తీసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఆ తరువాత ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ తీసుకోవడానికి మాత్రమే అర్హులు అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఉజ్వల పథకం నుండి లబ్ధి పొందుతున్న వారు కూడా మొత్తం చెల్లించి సిలిండర్ పొందవలసి ఉంటుంది. తరువాత వారికి కేంద్ర ప్రభుత్వ వాటా , రాష్ట్ర ప్రభుత్వ వాటా బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుందని తెలియజేశారు. ఆదాయ పన్ను చెల్లించువారు , మున్సిపాలిటీలో 1000 చెదరపు అడుగుల ఇంటికి పన్ను చెల్లిస్తూ ఉంటే , నాలుగు చక్రాల మోటారు వాహనం ఉన్నవారు , 300 యూనిట్లు కరెంటు బిల్లు చెల్లించు వారు , మూడు ఎకరాలు తడి పొలము లేదా 10 ఎకరాలు మెట్ట పొలం కలిగివున్న చో దీపం పథకానికి అర్హులు కారు. ప్రస్తుతము ఉన్న రేషన్ కార్డు మరియు గ్యాస్ కార్డు యాక్టివ్ గా ఉండి ఉన్న వారికి మాత్రమే ఈ పథకము వర్తిస్తుంది అని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా సప్లై అధికారి రాజా రఘువీర్ మరియు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.